E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 98 (కాంప్లిమెంటరీ కాపీ) 18-2 - 2024 పేజీలు : 12

Digital Edition

విలేకర్లు కావలెను
ప్రజా గొంతుక
9948686969

## తెలంగాణకు కాళేశ్వరం

# వరప్రదాయిని కాదు

- మామా, అల్లుడు కలిసి రాష్ట్రానికి ద్రోహం చేశారు
- కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి వరప్రదాయిని కాదు...
- తెలంగాణ సమాజానికి కళంకంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యా
- తుమ్మిడిహెట్టి వద్దే కట్టాలని ఇంజనీర్లు చెప్పారు..
- మేడిగడ్డ బ్యారేజీ కేసీఆర్ పుర్రెలో పుట్టిన బుద్ధి
- మామా, అల్లుడు కలిసి రాష్ట్రానికి ద్రోహం చేశారు..
- ఖజానాను దోచుకొనేందుకే దుర్మార్గానికి ఒడిగట్టారు
- ఎవరి ఒత్తిడితో సంతకం పెట్టారో హరీశ్‌రావు చెప్పాలి..
- తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీయే
- విభజన బిల్లు పెట్టినప్పుడు కేసీఆర్ ఎక్కడ?..
- శ్వేతపత్రంపై చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు



హైదరాబాద్, ఫిబ్రవరి 17 :

కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి వరప్రదాయిని కాదు... తెలంగాణ సమాజానికి కళంకంగా మారిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తుమ్మిడిహెట్టి వద్దే బ్యారేజీ కట్టాలని ఇంజనీర్లు చెప్పినా కేసీఆర్ వినలేదన్నారు. మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టాలన్నది అప్పటి సీఎం పుర్రెలో పుట్టిన బుద్ధేనని చెప్పారు. మామా అల్లుడు కలిసి రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. దోచుకోవాలని, దాచుకోవాలనే ఆలోచనతోనే ఇంతటి దుర్మార్గానికి ఒడిగట్టారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై సిటింగ్ లేదా రిటైర్డ్ జడ్జి విచారణకు వచ్చినప్పుడు ఎవరి ఒత్తిడి మేరకు ఈ పనులు చేశారో హరీశ్‌రావు చెప్పాల్సి ఉంటుందన్నారు. విచారణ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. నీటి పారుదల రంగంపై తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో విడుదల చేసిన శ్వేతపత్రంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడారు. నిపుణులు ఏదైనా ఆలోచన చెబితే మార్పులు చేర్పులు చెప్పడం వేరని, కానీ, కేసీఆరే కొంతమంది అధికారుల్ని, విశ్రాంత ఇంజనీర్లని కూర్చోబెట్టి 'ఇదీ నా ఆలోచన, ఇలా ముందుకు వెళ్లాలనుకుంటున్నా, దీనిపై మీ అభిప్రాయాన్ని సాంకేతిక నిపుణులుగా పూర్తిగా పరిశీలించి అన్ని పరిగణనలోకి తీసుకుని నివేదిక ఇవ్వాలి' అని రూట్‌మ్యాప్ డిసైడ్ చేశారన్నారు.

కేసీఆర్, హరీశ్‌రావు కలిసి గోదావరి ప్రాజెక్టులపై విశ్రాంత ఇంజనీర్లతో కమిటీ వేశారని చెప్పారు. కమిటీలో బి.అనంతరాములు, వి.వెంకటరామారావు, ఎస్.చంద్రమౌళి, జి.దామోదర్‌రెడ్డి, ఎం.శ్యాంప్రసాద్‌రెడ్డి సభ్యులుగా ఉన్నారని, వారు బ్యారేజీల నిర్మాణంపై 14 పేజీల నివేదిక ఇచ్చారని వెల్లడించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుల మీద తుమ్మిడిహెట్టి దగ్గర కాకుండా ఇతర ప్రాంతాల్లో నిర్మించడానికి అవసరమైన రీడిజైనింగ్‌కు కేసీఆర్ ఆదేశంతో పునాది పడిందన్నారు. నిపుణులు రియల్, ఫిజికల్, టోపోషీట్స్ సర్వే చేసి నివేదికలో చేర్చారని చెప్పారు. గోదావరి జలాలకు సంబంధించిన చరిత్రను, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను కూడా ఇందులో పొందుపర్చారన్నారు.

ప్రాజెక్టుల్లో జరిగిన వ్యవహారాలను మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి బరువెక్కిన హృదయంతో సభ దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. జరిగిన తప్పులకు క్షమాపణలు కోరాల్సిన విపక్ష నేతలు మంత్రి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌నే తప్పుల తడక అంటూ దూషించి తమ తప్పులను కప్పిపుచ్చుకొనే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నష్టం జరిగిందనే తెలంగాణ ప్రజలు నీళ్ల కోసం కొట్లాడారని రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. ఆ నీళ్ల కోసమే ప్రత్యేక రాష్ట్రం కోరారన్నారు. నాడు తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని రేవంత్ స్పష్టం చేశారు. పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామితోపాటు సభలో చాలామంది తెలంగాణ ఎంపీలు పెప్పర్ స్ప్రే దాడికి ఎదురొడ్డి నిలబడి తెలంగాణ బిల్లును కాపాడుకున్నారని చెప్పారు. అదంతా పార్లమెంటు రికార్డుల్లో నమోదై ఉందన్నారు. అసలు బిల్లు పెట్టినపుడు కేసీఆర్ ఎక్కడున్నారని రేవంత్‌రెడ్డి నిలదీశారు.



ఘనంగా పోరాట యోధుని పుట్టిన రోజు వేడుకలు..

# 70వ ప్రాయంలోకి కేసీఆర్..



మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక కాలం సీఎంగా పనిచేసిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బర్త్‌డే నేడు. గులాబీ బాస్ 70వ జన్మదిన వేడుకల్లో భాగంగా దేవాలయాలు, మసీదులు, చర్చిలలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహిస్తారు పార్టీ కార్యకర్తలు. కేసీఆర్ అంటే మూడు అక్షరాలు కాదు. ఆయన ఒక స్వప్నం, ఒక లక్ష్యం, ఒక సంకల్పం, ఒక వ్యూహం, ఒక పోరాటం. చిన్న నాయకుడుగా ప్రారంభమై నేడు దేశరాజకీయాల్లో చర్చనీయాంశంగా మారారు. ఈయన పుట్టిన రోజు సందర్భంగా దివ్యాంగులకు వీల్ చెయిర్లు, ఆటో డ్రైవర్లకు ఆరోగ్య, ప్రమాద బీమా పత్రాలు అందించనుంది బీఆర్ఎస్. తెలంగాణ ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లి ప్రత్యేక తెలంగాణ సాధించి రెండుసార్లు సీఎంగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్‌కు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నిరాశను కలిగించాయి. కాంగ్రెస్ పార్టీ అధికారం దక్కించుకోవడంతో ఆయన పార్టీ ప్రతిపక్షానికి పరిమితమైంది.ఎన్నికల ఫలితాల తర్వాత ఫామ్‌హౌస్‌లో కాలుజారి పడిపోవడంతో కేసీఆర్‌కు యశోదా ఆసుపత్రిలో తుంటి ఎముక మార్పిడి నిర్వహించారు. ఈ మధ్యే కోలుకున్న కేసీఆర్ ప్రతిపక్ష నేతగా బాధ్యతలు కూడా స్వీకరించారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకున్నా ఇటీవల నల్గొండలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. లోక్‌సభ ఎన్నికలకు అజెండాను కూడా సిద్ధం చేసిన ఆయన మెజార్టీ ఎంపీ సీట్లు గెలుచుకునేందుకు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. తెలంగాణకు అసలైన ప్రాతినిధ్యం వహించేది బీఆర్ఎస్ పార్టీయేనని ఘంటాపథంగా చెప్పారు.ఈ తరుణంలో ఆయన 70వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ వర్గాలు నిర్ణయించాయి. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ ప్రముఖుల సమక్షంలో కేసీఆర్ బర్త్ డే వేడుకలు నిర్వహించనున్నారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు బీఆర్ఎస్ నేతలు. కేసీఆర్ రాజకీయ నేపథ్యంపై రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని ప్రదర్శిస్తారు. కేసీఆర్ జన్మదిన వేడుకలను గ్రామాల్లోనూ ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ శ్రేణులకు పార్టీ అధిష్టానం సూచించింది.

# డిజైన్.. నాణ్యత లోపం..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ నీటిపారుదల రంగంపై శాసనసభలో రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రజంటేషన్ ఇచ్చారు. "కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీ ఎంతో ముఖ్యమైనది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ద్వారా గత ప్రభుత్వం 19 లక్షల ఎకరాలకు నీరిచ్చే ఆలోచన చేసింది. దురదృష్టవశాత్తూ మేడిగడ్డ కుంగిపోయింది. డిజైన్, నిర్మాణ లోపాలు, ఓఅండ్ఎం పర్యవేక్షణ లోపం కారణంగా బ్యారేజీ కుంగిపోయింది. వందేళ్లు ఉండాల్సిన బ్యారేజీని.. కేవలం మూడేళ్లలోనే కుప్పకూలిపోయే స్థితికి తీసుకొచ్చారు" అని ఉత్తమ్ మండిపడ్డారు. కుంగిపోయిన బ్యారేజీ, పియర్ 20 కింద నుంచి పైవరకు ఏర్పడిన పగుళ్లను ప్రజంటేషన్ ద్వారా మంత్రి వివరించారు."గత ప్రభుత్వ నిర్వాకం, అవినీతి కారణంగా మేడిగడ్డ ఈ స్థితిలో ఉంది. రూ.1800 కోట్లతో టెండర్లు పిలిచారు. ఆ తర్వాత అంచనా వ్యయం పెంచుతూ రూ.4,500 కోట్లకు తీసుకెళ్లారు. అంటే.. ఎంత అవినీతి జరిగిందో అర్థమవుతోంది. స్వతంత్ర భారత దేశంలో ఈ తరహా అవినీతి జరగలేదు. ఇకపై జరగబోయేదీ లేదు. గత ఏడాది అక్టోబర్ 21న మేడిగడ్డ కుంగితే.. మేం అధికారంలోకి వచ్చే వరకు ఏ ఒక్కరోజు కూడా మాజీ సీఎం కేసీఆర్ ఈ విషయంపై స్పందించలేదు. ప్రాజెక్టులపై సలహాలు, సూచనలు ఇచ్చే అధికారం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీకి (ఎన్‌డీఎస్‌ఏ) ఉంది. ప్రణాళిక, డిజైన్, పర్యవేక్షణ లోపం కారణంగానే మేడిగడ్డ డ్యామేజీ అయిందని ఎన్‌డీఎస్‌ఏ నివేదికలో స్పష్టంగా చెప్పింది. అన్నారం బ్యారేజీకి ఈ తరహా ప్రమాదం పొంచి ఉందని నివేదికలో తెలిపింది" అని ఉత్తమ్ అన్నారు.

### గుత్తేదారులకు రూ.వేల కోట్లు లబ్ధి చేకూర్చారు

"గత ప్రభుత్వం చేసిన ప్రతి రూపాయికి వచ్చే ప్రయోజనం 52 పైసలే. గుత్తేదారులకు రూ.వేల కోట్లు లబ్ధి చేకూర్చినట్లు కాగ్ నివేదికలో చెప్పింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అన్ని పంపులు పనిచేస్తే రోజుకు 203 మిలియన్ యూనిట్లు విద్యుత్ వినియోగం అవుతుంది. రాష్ట్రంలో అన్ని రంగాల ఒకరోజు విద్యుత్ వినియోగం కేవలం 196 మిలియన్ యూనిట్లు మాత్రమే. కాళేశ్వరం విద్యుత్ ఛార్జీలు ఏడాదికి రూ.10,374 కోట్లు. ఎలాంటి సర్వే నిర్వహించకుండా మల్లన్న సాగర్ నిర్మించారు. చిన్నపాటి ప్రకంపనలు వచ్చినా ప్రమాదంలో పడుతుంది. ఆ ప్రాజెక్టు పరిధిలో ప్రజలకు ప్రమాదం

## వాళ్లిద్దరు కలిసి తెలంగాణకు ద్రోహం చేశారు.. సబితమ్మ ఇప్పుడెందుకు మాట్లాడటం లేదు? : సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

అసెంబ్లీ సమావేశాల్లో ఇరిగేషన్ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా సభలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వాడివేడిగా చర్చజరిగింది. చర్చలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. రాజ్యాంగ బద్ద సంస్థలు మాట్లాడిన మాటలు మేము సభలో చెప్పాం. ఎవరి అభిప్రాయంను వారు చెప్పొచ్చు. మేము వద్దని అడ్డుకోము, చెప్పలేము. కాళేశ్వరంపై కొంతమంది రిటైర్డ్ ఇంజనీరింగ్ అధికారులతో కమిటీ వేసి ఆయనకు ఇష్టం వచ్చినట్లు రిపోర్ట్ ను మాజీ సీఎం కేసీఆర్ తయారు చేయించుకున్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక సైనికుడు లాగా బరువెక్కిన గుండె చేసుకుని గత ప్రభుత్వంలో చేసిన తప్పుల్ని మన సభ ముందు ఉంచారు. బీఆర్ఎస్ హయాంలో తప్పులు జరిగాయని తేటతెల్లం అయింది. గతంలో చేసిన తప్పుల్ని ఒప్పుకుని మాజీ మంత్రి హరీశ్ రావు క్షమాపణలు చెప్పి.. ఇప్పుడు సలహాలు, సూచనలు ఇవ్వాలి. కానీ, మళ్లీ తప్పులను కప్పిపెట్టడానికి మాజీ మంత్రి ప్రయత్నం చేస్తే ఎలా అంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.మేడిగడ్డ వద్ద గోదావరిపై బ్యారేజీ నష్టదాయకం అని ఐదుగురు సభ్యుల ఇంజినీర్స్ కమిటీ నివేదిక ఇచ్చారు.. గత ప్రభుత్వం ఆ నివేదికను తొక్కిపెట్టి కేసీఆర్ ఆలోచన ప్రకారం మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టారు. వాళ్లు వేసుకున్న కమిటీ మేడిగడ్డ దగ్గర బ్యారేజీ కట్టకూడదని అప్పుడే చెప్పారు. అయిన వాళ్ల మాట వినకుండా అక్కడే ప్రాజెక్ట్ కట్టారు. నా మిత్రుడు హరీశ్ రావు మారాడని అనుకున్నా.. కానీ, ఆ పరిస్థితి కనిపించడం లేదు. హరీశ్ రావు, వాళ్ల మామ కేసీఆర్ కలిసి తెలంగాణకు ద్రోహం చేశారంటూ రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం జరిగిందనే తెలంగాణ ఉద్యమం జరిగింది.. తెలంగాణ వచ్చాక ఆ అన్యాయం మరింతగా జరిగిందని రేవంత్ అన్నారు. తెలంగాణ ఇచ్చింది మేమే.. తెచ్చింది మేమే చెప్పుకుంటున్నారు.. పార్లమెంట్ లో బిల్లు పెట్టినప్పుడు కేసీఆర్ ఎక్కడ ఉన్నారు? అంటూ రేవంత్ ప్రశ్నించారు. పార్లమెంట్ లో పెప్పర్ స్ప్రే బారిన పడింది మా కాంగ్రెస్ ఎంపీలే అంటూ రేవంత్ అన్నారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు నీళ్ల విషయంలో అన్యాయం జరిగితే సబితా ఇంద్రారెడ్డి కూడా ధర్నా చేశారు. కానీ, ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదంటూ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తమ్ముళ్లు తప్పుచేస్తే అక్కలు చెప్పాలి కదా.. కానీ, సబితా ఇంద్రారెడ్డి మాట్లాడడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో, కాంగ్రెస్ పార్టీలో ఉమ్మడి పోరాటం చేసిన సబితా ఇంద్రారెడ్డి ఇప్పుడు ఎందుకు మాట్లాడడం లేదంటూ సీఎం రేవంత్ సభలో ప్రశ్నించారు.

## మీరు చెప్పినట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా..

మొదటిపేజీ తరువాయి

నిజాం కంటే ముందు లెక్కలు కూడా ఖర్చు పెట్టారా అంటూ కాంగ్రెస్ శ్వేతపత్రంపై హరీశ్ రావు ఎద్దేవా చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ మీద కేఆర్ఎంబీ, కేంద్రానికి ఫిర్యాదు చేశామని అన్నారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీ రాకుండా మూడు రోజులు ప్రిపేర్ అయ్యారు. కానీ, వాళ్లు కేవలం మా మీద బురద చల్లడానికి ప్రయత్నం చేశారంటూ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏమి పనులు చేయకుండా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ అంచనాను 35వేల కోట్ల అంచనా పెంచారు. ఒక్క ప్రాజెక్ట్ కు నాలుగు జిల్లాల్లో శంకుస్థాపన చేశారంటూ హరీశ్ రావు ఎద్దేవా చేశారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పుకోలేదు. ప్రాజెక్టులు అప్పగించాలన్న గెజిట్ నోటిఫికేషన్ ను మేం వ్యతిరేకించామని హరీష్ రావు చెప్పారు. ఆయకట్టు విషయంలో శ్వేపత్రంలో రెండు చోట్ల రెండు విధాలుగా చెప్పారు. రూ. 775 కోట్లు ఖర్చు పెట్టి ఎల్లంపల్లి, మిడ్ మానేరు పూర్తి చేశాం. సభను ఉత్తమ్ తప్పదోవ పట్టించే యత్నం చేశారంటూ హరీశ్ రావు మండిపడ్డారు

తప్పులు అంగీకరించకుండా ఎదురుదాడికి దిగుతారా?

## భారాసపై సీఎం రేవంత్ ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నీటిపారుదల రంగంపై తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేసింది. దీనిపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు."నీటిపారుదల రంగంపై విపక్షాలు అభిప్రాయం చెప్పాయి. గత ప్రభుత్వం గోదావరి ప్రాజెక్టులపై విశ్రాంత ఇంజినీర్లతో కమిటీ వేసింది. ఆ కమిటీ నివేదికను సభ ముందు ఉంచుతున్నా. తుమ్మిడిహట్టి వద్ద కాకుండా మరోచోట ప్రాజెక్టు రీడిజైనింగ్‌కు ఇక్కడే పునాది పడింది. గత ప్రభుత్వం తప్పులు అంగీకరించి తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పి ఉంటే బాగుండేది. వారు చేసిన తప్పులను అంగీకరించి సలహాలు ఇస్తే కొంతమేరకైనా సమాజం అభినందించేది. తప్పులు అంగీకరించకుండా ఎదురుదాడి చేస్తున్నారు. మంత్రి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తే తప్పుల తడక అంటున్నారు. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు" అని రేవంత్ మండిపడ్డారు.

## దూడూ బసవన్నకూ.. ఆన్‌లైన్ పేమెంటు



హైదరాబాద్: ఆన్‌లైన్ పేమెంట్స్ జనజీవనంలో ఓ భాగంగా మారిపోయాయి. చాలామంది జేబులో డబ్బులు ఉంచుకోవడం కూడా మానేస్తున్నారు. ఈ క్రమంలో యాచకులు ఎదురైతే జేబులు తడుముకొని చిల్లర లేదని చెప్పడం పరిపాటిగా మారింది. దీంతో యాచకులు కూడా కాలానుగుణంగా మారుతూ క్యూఆర్ కోడ్ వెంట తీసుకెళ్తున్నారు. ఆ కోవలోనే సికింద్రాబాద్ ప్రాంతంలో ఓ ఆలయం వద్ద తన గంగిరెద్దు తలపై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశాడో వ్యక్తి. ప్రజలు స్కాన్ చేసి డబ్బు పంపగానే 'అయ్యగారికి దండం పెట్టు' అంటూ డూడూబసవన్నతో విన్యాసాలు చేయిస్తున్నాడు.

## అది వైట్ పేపర్ కాదు. అబద్దాల చిత్తు పేపర్ :



హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం వైట్ పేపర్ అంటే అర్థాన్నే పూర్తిగా మార్చేసింది.. శ్వేతపత్రాన్ని నల్లపత్రంగా, పూర్తిగా అబద్ధాల పత్రంగా, తమకు నచ్చిన అంశాలు చెప్పుకునే ఓ రఫ్ పేపర్ గా మార్చేసింది అని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖపై వైట్ పేపర్ ఇవ్వడం అంటే.. రాష్ట్రంలోని భారీ ప్రాజెక్టుల నుంచి చిన్నతరహా నీటి వనరుల దాకా అన్ని వివరాలు ఉండాలి. ఎన్ని ప్రాజెక్టులు ఉన్నాయి.?. వాటి సామర్థ్యం, వాటి ద్వారా అందుతున్న సాగునీరు.? గతంలో ప్రాజెక్టుల పరిస్థితి..? ప్రస్తుత పరిస్థితి%ా% ఎన్ని చెరువులను పునరుద్ధరించారు.? వాటి ద్వారా వచ్చిన ఫలితం ఏంటనేది కూడా శ్వేతపత్రంలో ఉండాలన్నారు.సాగు విస్తీర్ణం ఎక్కడి నుంచి ఎక్కడికి పెరిగింది..? పంటల ఉత్పత్తి ఎన్ని టన్నుల నుంచి ఎన్ని టన్నులకు పెరిగింది.? ఒకప్పుడు మంచినీటి సరఫరా ఎలా ఉండేది.? ఇప్పుడు మంచినీరు ఎలా అందుతోంది.? పరిశ్రమలకు నీటి వసతి ఎలా ఉంది.? దీని కోసం చేసిన ఖర్చు ఎంత.? నీరు అందడం వల్ల పెరిగిన స్థూల ఉత్పత్తి ఎంత.? అనే వివరాలు పొందుపరచాలి.2014లో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం కోటి 31 లక్షల ఎకరాలు. 2023కు వచ్చే సరికి అది రెండు కోట్ల20 లక్షల ఎకరాలకు పెరిగింది. కేవలం 9 ఏళ్లలో దాదాపుగా రెట్టిపు అయ్యింది. 2014లో 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే.. 2023లో అది 2.7 కోట్ల మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇలా పెరిగిన పరిశ్రమలు, వాటిలో పెరిగిన

## చికెన్ తినేవారికి హెచ్చరిక చేస్తున్న ఆహార నిపుణులు

సిరివెన్నెల ప్రత్యేక ప్రతినిధి

మూడేళ్లు కరోనాతో ఇబ్బంది పడ్డ తెలుగు ప్రజలను మరో మహమ్మారి భయపెడుతోంది.బర్డ్ ఫ్లూ వేగంగా తరుముకొస్తోంది.కొన్ని నెలలుగా కేసులు క్రమంగాపెరుగుతున్నాయి.బర్డ్ ఫ్లూతో కోళ్లు చనిపోతుండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా పొదలకూరు, కోవూరు మండలాల్లో బర్డ్ ఫ్లూ బయటపడింది.ఈ వైరస్‌తోనే కోళ్లు చనిపోతున్నాయని నిర్ధారించారు. మొన్నటి వరకు కేరళకే పరిమితమైన వైరస్.ఇప్పుడు ఏపీలోకి ఎంటర్ అయింది.నెల్లూరు జిల్లాలో బర్డ్ ఫ్లూ వేగంగా వ్యాప్తి చెందుతున్నట్లు వైద్యులు గుర్తించారు. పొదలకూరు, కోవూరులో తీవ్రత ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. వైరస్ నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా అధికారి ఆదేశించారు. వెంటనే గ్రామాల పరిధిలోని పది కిలోమీటర్ల వరకు మూడు రోజులు చికెన్ షాపులు మూసివేయించాలని ఆదేశించారు. కిలోమీటర్ పరిధిలోని షాపులు మూడు నెలల వరకు తెరవకుండా చూడాలని సూచించారు.ఇక బర్డ్ ఫ్లూతో చనిపోయిన కోళ్లను ఎవరూ తినొద్దని తెలిపారు. చనిపోయిన కోళ్లను పాతిపెట్టాలని, బయట పడేయవద్దని పేర్కొన్నారు. కోళ్ల ఫాంలు, చికెన్ షాపుల్లో పనిచేసేవారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కోడి గుడ్ల, చికెన్ తినకపోవడం చాలా మంచిదని తెలిపారు. ఇదిలా ఉంటే ఇప్పటికే నెల్లూరు జిల్లాలో చికెన్ అమ్మకాలు పడిపోయాయి. ప్రజలు తినడం మానేశారు

## జిల్లా సదస్సును జయప్రదం చేయండి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ



సిరివెన్నెల : సూర్యాపేట సిటీ

ఎస్సీ వర్గీకరణకై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కి వ్యతిరేకంగాసూర్యాపేట జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో ఈనెల 27 న జరిగే మాదిగ, మాదిగ ఉపకులాల జిల్లా సదస్సు ను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు పల్లేటి లక్ష్మణ్ మాదిగ అధ్యక్షతన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. 29 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటు లో చట్టబద్ధ కల్పించాలని ఎన్నో పోరాటాలు చేస్తున్నాం కానీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్లో చట్టబద్ధ కల్పించకుండా దాటవేట ధోరణి ప్రదర్శిస్తున్నాడని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల ప్రతాపం చూపిస్తామని ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే వరకు అవిశ్రాంతంగా పోరాడుతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ముఖ్యఅతిథిగా ఈ సభకు హాజరవుతున్నారని మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు, విద్యావంతులు, మేధావులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు, అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు వంగాల వెంకన్న, జిల్లా నాయకులు పోతురాజు వెంకన్న, పట్టణ అధ్యక్షుడు కనుక ప్రశాంత్,గుడపురి ఉపేందర్, అరవింద్, ఒగ్గు వినోద్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## కాకతీయ జూ పార్కుకు పెద్దపులి.. త్వరలో మరిన్ని ఆకర్షణలు

వరంగల్: కాకతీయ జూ పార్కు కు త్వరలో కొత్త ఆకర్షణలు జత కానున్నాయి. జూలో సౌకర్యాలతోపాటు అదనంగా జంతువుల ప్రదర్శన పెంచాలని ఇటీవల మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. ఈ మేరకు అటవీ శాఖ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఏప్రిల్ 1 నుంచి జూలో పెద్దపులి, అడవి దున్న, మరో రెండు రకాల జింకలను సందర్శకులకు అందుబాటులో ఉంచుతామని చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ ఎంసీ ఫర్గెయిన్ తెలిపారు.ప్రస్తుతం జూలో ఉన్న సౌకర్యాలు, అదనపు ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలిసి ఆయన సమీక్షించారు. నూతనంగా ఏర్పాటు చేసిన పక్షుల కేంద్రం, బ్యాటరీ వాహనాన్ని ప్రారంభించారు. మంత్రి సూచనల మేరకు పార్కును మరింత ఆకర్షణీయంగా

## జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదానం

ప్రజా గొంతుక గద్వాల టౌన్



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లింగాల సత్య జ్ఞాపకార్థం వారి భర్త లింగాల ఆంజనేయులు శెట్టి నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 200 మందికి అన్నదానం చేశారు .ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే వారు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద ప్రజలు ,వారికి సహాయకులుగా వచ్చేవారికి ఈ అన్నదాన కార్యక్రమం ఎంతోమందికి ఉపయోగపడుతుందని శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం అన్నదాన ట్రస్టు నిర్వాహకులు మరిడి శ్రీకాంత్, బాలాజీ, వెంకటరమణ లు తెలిపారు. వివిధ సందర్భాలను పురస్కరించుకొని అన్నదానం చేయాలనుకున్న దాతలు తమను సంప్రదిస్తే వారికి నది అగ్రహారం శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ తరఫున తగు సహకారం అందజేస్తామని వారు తెలియజేశారు. నిర్వాహకులు మరిడి శ్రీకాంత్ మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని ఆకలితో ఉన్న 200 మందికి ఈరోజు ఆకలిని తీర్చిన దాతలు వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఎల్లవేళలా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఒకరోజు అన్నదానం కోసం ముందుకు వచ్చే దాత 3116 రూపాయలు చెల్లిస్తే ఆ దాత పేరుపై ఒకరోజు అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.

## గుర్రంపోడులో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు....

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలు ఎంపీపీ ల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ప్రజా జీవితంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర రావు ఉపాధ్యక్షుడు వెలుగు రవి,రైతు సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల కురుమారెడ్డి, కుప్ప పృథ్వీరాజ్, వేముల యాదయ్య వడిత్య నాగరాజు నాయక్,మండలి రాములు, మేకల వెంకటరెడ్డి,తరి వెంకటయ్య,కామల్ల రాములు,రేపాక పుల్లయ్య సయ్యద్ మియా,షేక్ సిరాజు,సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్,మండల యువజన నాయకులు కునూరు సైదిరెడ్డి,వనమాల మహేందర్,బానాల రామకృష్ణారెడ్డి, ఇస్మాయిల్, వెలుగు నవీన్,కుందారపు యాదగిరి,భాస్కర్,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు

## గద్వాల ఉపాధ్యాయుడికి శిక్షారత్న పురస్కారం

ప్రజా గొంతుక గద్వాల టౌన్



జోగులాంబ గద్వాల జిల్లా. గద్వాల మండల పరిధిలోనిశెట్టి అగ్రహారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు జి.సుబ్బరాజు కు శిక్షా రత్న పురస్కారం లభించింది. చత్తీస్ గడ్ రాష్ట్రానికి చెందిన నవాచారి గతివిదియా సమూహ్ వారు ఈ అవార్డ్ ని అందజేశారు. తెలంగాణ రాష్ట్రం నుండి ఆరుగురు ఎంపిక కాగా జోగులాంబ గద్వాల జిల్లా నుంచి వీరు ఎంపిక కాబడ్డరు. పోస్ట్ ద్వార వసంత పంచమి పర్వదినం సందర్బంగా అవార్డ్ అందించారు. విద్యార్థుల్లో గుణాత్మక ,నైతిక,శాస్త్ర సాంకేతిక , నాయకత్వ లక్షణాలు పెంపొందించడం తో పాటు పలు సృజనాత్మక అంశాల లో శిక్షణ ఇవ్వడం, పలు జాతీయ స్థాయి సెమినార్ల లో పాల్గొన్నందుకు గాను ఈ అవార్డ కి ఎంపిక చేసినట్లు నవాచారి గతివిదియా సమూహ్ తెలంగాణ రాష్ట్ర కో అర్డినేటర్ కొడంగల్ కి చెందిన ఇల్లూరి క్రాంతి కుమార్ తెలిపారు. కాగా ఉపాధ్యాయుడు సుబ్బరాజు కు ఈ అవార్డు రావడం పట్ల పలువురు ఉపాధ్యాయులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ఈ నెల 19న నల్లగొండ జిల్లా కేంద్రానికి మందకృష్ణ మాదిగ రాక

ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్/నాగార్జున సాగర్ నియోజక వర్గం

షెడ్యూల్డ్ కులాల ఎస్ సి రిజర్వేషన్ల వర్గీకరణ త్వరలోనే జరుగుతు%శీ%దని దానికి మాదిగ మరియు ఉప కులాలు పోరాటానికి ఫలీత%శీ% వస్తుందని మహాజన సోషలిస్టు పార్టీ ఎం ఎస్ పి ఎం ఆర్ పి ఎస్. బొజ్జ చిన్న మాదిగ జిల్లా సీనియర్ నాయకులు అన్నారు, మారుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 19నఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నల్లగొండ పట్టణంలోని జె.ఎస్.ఎం ఫంక్షన్ హాల్ లో జరుగు నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. కావున నిడమనూరు మండల పరిధిలో ఉన్న ఎం ఆర్ పి ఎస్ ,ఎం పి ఎస్ ,అనుబంధసంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం సదస్సు ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంల ఎం ఈ ఎఫ్ జిల్లా నాయకులు చిత్రం ప్రసాద్ ఎం ఆర్ పి ఎస్ మారుపాక గ్రామ అధ్యక్షులు చిత్రం శంకరయ్య మాదిగ,ఇస్రా వెంకటేశం,చిత్రం ఆరోగ్యం చిన్న పెద్దలు సంపత్ కుమార్ చిత్రం సైదులు వెంకటయ్య దుర్గయ్య సోమయ్య కృష్ణయ్య ఏసు చంద్రయ్య చిత్రం పెద్దలు.తదితరులు పాల్గొన్నారు.



### నేడు ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి

# టాలెంట్ టెస్ట్ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి

ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి జగదీష్, కోరే రమేష్.

ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18న జరిగే నల్గొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కరపత్రాలను నిడమనూరు మండల కేంద్రం లో విడుదల చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఎప్పుడు ఉద్యమాలే కాకుండా పేద మధ్య తరగతి విద్యార్థుల కోసం ప్రతి సంవత్సరం కామన్ పరీక్షల కంటే ముందు ఇలాంటి ప్రతిభ పరీక్షలు నిర్వహించి విద్యార్థులలో ఉన్న భయాన్ని పోగొట్టడంలో ఎస్ఎఫ్ఐ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అధ్యయన పోరాట నినాదం తో ఏర్పడ్డ ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యార్థుల సమస్యలపై పోరాడుతుందని అన్నారు ఈ పదో తరగతి జిల్లాస్థాయి టాలెంట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరికీ మంచి పారితోషికాలు బహుమతి ప్రధానం కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలలో చదివే పదొవ తరగతి విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొని ఇప్పటివరకు ఎంత చదివినం ఇంకా ఏ విధంగా చదివితే విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి వీలు పడుతుందో అర్థం అవుతుందని అన్నారు. ఈ పరీక్ష పదో తరగతి సబ్జెక్టుల మీదనే వుంటుందని పేద మధ్య తరగతి విద్యార్థులు అందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదువు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల లకు మంచి పేరు తీసుకొచ్చి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరడం జరిగింది. భవిష్యత్తులో జరగబోయే పదవ తరగతి కామన్ పరీక్షల్లో తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లాను ముందు బాగానా నిలుపాలని అన్నారు. విద్యార్థులందరూ తమ పాఠశాలలో హెడ్మాస్టర్ దగ్గర 30 రూపాయల ఫీజులు చెల్లించి హాల్ టికెట్ పొందగలరు. మరియు మరింత సమాచారం కొరకు ఎస్ఎఫ్ఐ కార్యాలయను సంప్రదించి 9553801351, 9010679628 హాల్ టిక్కెట్లు పొందగలరు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హాలియా అనుముల మండల అధ్యక్షులు దోసపాటి నవీన్ గోపి ఖమ్మంపాడు సాయి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# అహోరాత్రులు శ్రమయే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

- కెసిఆర్ కు ఘనంగా పుట్టినరోజు వేడుకలు
- రామగుండం మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

ప్రజా గొంతుక/గోదావరిఖని ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపింది మాజీ సిఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కెసిఆర్ అహోరాత్రులు శ్రమించారని రామగుండం మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. తెలంగాణ జాతిపిత.. తెలంగాణ ఉద్యమ రథసారథి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను శనివారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రామగుండం మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఘనంగా నిర్వహించారు. మెడికల్ కళాశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు.నిరుపేద విద్యార్థులకు ప్యాకెట్ మని అందించారు. అశ్రమాల్లో అన్నదానం చేసారు.గిఫ్ట్ ఏ స్మైల్ కింద అంతర్గాం మండలం విలేజ్ అంతర్గాం గ్రామానికి చెందిన కాంపెల్లి ఎల్లమ్మకు నూతన గృహాన్ని చందర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రతిగడపకు సంక్షేమ పథకాలు చేరాయని అనడంలో అతిశయోక్తి లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కెసిఆర్ అహోరాత్రులు శ్రమించారని అన్నారు. నీళ్లు నిధులు నియామకాల తో తెలంగాణ రాష్ట్రం దేశంలోని మిగతా రాష్ట్రాల కంటే మొదటి స్థానంలో ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పిన కెసిఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని చందర్ అన్నారు. పేదింటి పెద్ద కొడుకు గా కెసిఆర్ నిలుస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తప్పొప్పులను ప్రజల పక్షాన కెసిఆర్ నిలబడి ఉద్యమిం చాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కెసిఆర్ జన్మదిన పురస్కరించుకుని రామగుండం నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా నిరుపేదకు ఇంటిని అందివ్వడం.. పలు స్వచ్ఛంద సేవా సంఘాల ద్వారా పాకెట్ మనీని అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం.. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేసిన కెసిఆర్ నిండు నూరేళ్లు దీవించాలని ఆయన కోరారు.నా చివరి శ్వాస వరకు కెసిఆర్ అడుగుజాడల్లోని నడుస్తానని చందర్ అన్నారు.ఈ కార్యక్రమాల్లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు జడ్పిటిసి ఆముల నారాయణ కార్పొరేటర్లు పెంట రాజేష్ కుమ్మరి శ్రీనివాస్ రమణ రెడ్డి కల్వచర్ల కృష్ణా వేణీ నాయకులు నడిపెల్లి మురళిధర్ రావు నూతి తిరుపతి పీచర శ్రీనివాసరావు ఆడప శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ సింహచలం రత్నకర్ జహిద్ పాషా దాసరి ఎల్లయ్య పిల్లి రమేష్ గడం నారాయణ జక్కల తిరుపతి అదర్సండే సమ్మారావు అడ్లూరి రాములు ఇరుగురాళ్ల శ్రావన్ వడ్డెపల్లి క్రాంతి చింటూ సట్టు శ్రీనివాస్ సత్తార్ ఖాన్ బుర్ర శంకర్ గౌడ్ ప్రదీప్ స్వప్న లక్ష్మి రమాదేవి సందిప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ టౌన్

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది మన తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ సాధించిన ఉద్యమ నాయకుడు చంద్రశేఖర రావు నీ తెలంగాణ ప్రజలు ఎన్నడు మర్చిపోరు మరియు ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆ దేవుడిని కోరుకుంటున్నాం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో 4 వ వార్డు కౌన్సిలర్ తురుగా శ్రీధర్ రెడ్డి 5 వ వార్డు కౌన్సిలర్ వల్ల కొండ మహేష్ బిఆర్ఎస్ నాయకులు పటేల్ శివ , రావిన్, వంశీకృష్ణ, సూర్య, వినోద్, శివ, రవితేజ, ఇతరులు పాల్గొన్నారు.

## నూతన డీపీఆర్ఓని కలిసిన చిన్న మధ్య తరహా పత్రికల జిల్లా అధ్యక్షుడు

ప్రజా గొంతుక గద్వాల టౌన్



జోగులాంబ గద్వాల జిల్లా పౌర సంబంధాల అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎండి. అరీఫుద్దీన్ ని చిన్న, మధ్య తరహా పత్రికల జిల్లా అధ్యక్షుడు, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు సి. రామన్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలోని పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఉన్న డీపీఆర్ఓ ఆయన పూల మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వార్తా తరంగాలు జాతీయ దినపత్రిక 2024సంవత్సర క్యాలెండర్ ని డీపీఆర్ఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జర్నలిస్టులు వెంకటేశ్వర్లు గౌడ్, రాఘవ గౌడ్, సుగంధర్ నాథ్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## బీసీ ఉద్యమాలకు దిక్సూచి కర్పూరి ఠాకూర్!

నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాలలో వర్ధంతి సభ

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల

శనివారం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కర్పూరి ఠాగూర్ జయంతిని ఘనంగా నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూ.బీసీల సామాజిక న్యాయ ఆకాంక్షలని దేశ రాజకీయ ఎజెండాపైకి తీసుకొచ్చిన మహానుభావుడు కర్పూరి ఠాకూర్ అని వివిధ బీసీ సంఘాల వివక్షకు గురైన నాయి బ్రాహ్మణ కులంలో పుట్టిన కర్పూరీ ఠాకూర్ సమాజంలోని అన్ని వర్గాలకు నాయకత్వం వహించే స్థాయికి ఎదిగారని వారు పేర్కొన్నారు. 1970 దశకంలో రెండు సార్లు బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కర్పూరి ఠాకూర్ అట్టడుగు మంగలి కులంలో పుట్టి అత్యున్నత స్థానానికి ఎదిగిన బీసీ నాయకుడిగా నిలిచాడని వారు పేర్కొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న కర్పూరీ ఠాకూర్ ని అగ్రవర్ణాలు కుట్రతో పదవి నుండి దించేసాయని వారు తెలిపారు. బీసీల న్యాయమైన రిజర్వేషన్లు, చట్టసభల్లో వాటా మొదలగు వాటిని రాజకీయ అంశాలుగా మలిచిన ఘనత కర్పూరి ఠాకూర్ కే దక్కుతుందని వారు తెలిపారు. సమాజంలో మెజార్టీ వర్గాలైన బీసీల న్యాయమైన హక్కుల విషయంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వివక్షను చూపుతుందని వారు ఆరోపించారు. బీసీ జనాభా లెక్కల సేకరణ విషయంలో మోడీ ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని తీసుకొని బీసీ జనగణనకు ముందుకు రావాలని వారు కోరారు. కర్పూరీ ఠాకూర్ అందించిన పోరాట స్ఫూర్తితో బీసీలు ఉద్యమించి ప్రభుత్వాల మెడలు వంచి సామాజిక న్యాయాన్ని దక్కించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్, నాయీ బ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు కొదురుపాక దత్తు, పట్టణ అధ్యక్షుడు విష్ణు భక్తుల సదానందం, ప్రధాన కార్యదర్శి చిలివేరు పున్నం, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, ఉపాధ్యక్షుడు సమ్మెట సత్యనారాయణ, కోశాధికారి స్వామి, జాయింట్ సెక్రెటరీ కంది నరసింహులు తదితరులు పాల్గొన్నారు.





# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



– జిల్లా కలెక్టర్ బి .ఎం. సంతోష్

ప్రజా గొంతుక గద్వాల టౌన్

ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఈనెల 28 నుండి మార్చి 19 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ అధికారులకు కోరారు. శనివారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం 3,990 మంది, రెండవ సంవత్సరం 4,575 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 8,567 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు 8:30 గం.లకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని , ఒక నిమిషం ఆలస్యం అయిన పరీక్ష కేంద్రానికి అనుమతి ఉండదని తెలిపారు. గ్రామాల నుండి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి వీలుగా ఆర్.టి.సి అధికారులు ప్రత్యేక బస్సులను 7:00 గం.లకు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష సమయంలో విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ చేసినచో చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పట్టుబడే విద్యార్థులకు రానున్న పరీక్షలో అనర్హులవుతారని తెలిపారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద హాల్ టిక్కెట్ లలో ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులకు సహకరించేందుకు హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరంగా విద్యుత్ ను సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగు నీరు , మరుగు దొడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య అధికారులు సిబ్బందిని నియమించి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు, హెల్త్ కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్.డి.ఓ చంద్రకళ ,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, ఇన్చార్జ్ డి.ఈ.ఓ ఇందిర, ఆర్.టి.సి డి ఎం మంజుల, డిప్యూటి డి.ఎం.ఎచ్.ఓ సిద్దప్ప, పోలీసు శాఖ ,విద్యుత్ శాఖ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

ప్రజా గొంతుక /వరంగల్ జిల్లా /ప్రతినిధి




నగరంలోని దేశాయిపేట రోడ్‌లో గల ఒయాసిస్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం రోజున జన్ను పరంజ్యోతి ఫౌండేషన్, మన అమెరికా తెలుగు సంఘం (మాట) సంయుక్త నిర్వహణలో ఉచిత వైద్య క్యాన్సర్ నిర్ధారణ శిబిరం జన్ను పరంజ్యోతి ఫౌండేషన్ చైర్మన్ జన్ను పరంజ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ సమాజంలో స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. నగరంలో పుట్టి విదేశాలలో స్థిరపడి తన మాతృభూమి ప్రజల ఆరోగ్యం కోసం వైద్య శిబిరాలు నిర్వహించడం సంతోషదాయకంగా ఉందన్నారు. బాల్య దశలో ఉపాధ్యాయులు చెప్పే విషయాల పట్ల శ్రద్ధ వహించినట్లయితే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారన్నారు. జన్ను పరంజ్యోతి మాట్లాడుతూ సమాజంలో వివిధ చెడు అలవాట్లతో ఐదు రకాల క్యానర్లు ప్రాణంతకరంగా మారుతున్నాయని అన్నారు. క్యాన్సర్ బారిన పడకుండా ఉండాలంటే చాలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరు క్యాన్సర్ గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ ప్రాణాంతకమైన వ్యాధులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయన్నారు. క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నా వ్యాధిగ్రస్తుల సంఖ్య మాత్రం తగ్గడం లేదని తెలిపారు. తొలి దశలోనే క్యాన్సర్ నిర్ధారణ అయితే చికిత్స ద్వారా జీవిత కాలాన్ని పొడిగించిన వారమవుతామనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. మాట వ్యవస్థాపక సలహాదారులు ప్రదీప్ సామల మాట్లాడుతూ మనం ఎదుగుతూ సామాన్యుల హితం కోసం చేతన్నైన సహాయంచేయాలనే ఉద్దేశంతో 'మాట'ను ఏర్పాటు చేసి రెండు తెలుగు రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 800మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ధనుంజయ్ సేవా కార్యక్రమాల నిమిత్తం లక్ష నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాట అధ్యక్షులు గానగోని శ్రీనివాస్, మాట ఇండియా కోఆర్డినేటర్ విజయభాస్కర్ రెడ్డి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జన్ను కిరణ్‌కుమార్, ఒయాసిస్ పూర్వ విద్యార్థులు దినేష్, వైద్యులు చంద్ర, మాదాసి ప్రణయ్, ప్రహర్ష, రిటైర్డ్ ఎంఈవో ఎం.సదానందం, బన్ను అరోగ్యదా సేవ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిన్నారం మండలంలో 2 కోట్ల యాభై లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

– జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఫిబ్రవరి 17

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోని కాజిపల్లి, దాచారం, నాల్తూరు, మాదారం, కొడకంచి, శివనగర్, రాలకత్వ, సోలక్పల్లి, ఇమామ్ నగర్, ఉట్ల, మంగంపేట్, జిన్నారం, జంగంపేట్, వావిలాల, లక్ష్మీ గూడెం గ్రామాలలో 2 కోట్ల 50 లక్షల ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులతో సీసీ రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు ప్రభాకర్, గడ్డపోతారం ఎంపీటీసీ జానాబాయి,ఎంపీటీసీ కొరబోయిన లావణ్య నరేష్, ఎంపీడీవో వై. అరుణ రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ అసిస్టెంట్ ఆఫీసర్ రామ్మోహన్, జిన్నారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, ఏ ఈ మల్లేష్, డి ఈ సార్, మాజీ సర్పంచులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందూర్ సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజు గౌడ్, రాజగోపాల్ రెడ్డి, జయప్రకాశ్, జిన్నారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, యువజన కాంగ్రెస్ నాయకులు కోరబోయిన నరేష్, మాజీ ఉపసర్పంచ్ జింకల రవి, రమేష్, కృష్ణారెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన



ప్రజా గొంతుక/ కేసముద్రం /ఫిబ్రవరి/ 17

మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్, పెనుగొండ మరియు ఉప్పరపల్లీ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఇంటర్నల్ మార్కుల పరిశీలన చేసినట్లు పీజీ హెచ్. ఎం. బండారు నరేందర్ తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలనలో బాగంగా ఆయా పాఠశాలలను సందర్శించి విద్యార్థులు తయారు చేసిన రికార్డులు పరిశీలించి విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు ఎ. మధు, కే. శ్రీహరి లు అయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి ని కలిసిన "ఎన్నారై చింత ప్రవీణ్ కుమార్ ఐఓసీ యుఎస్ఎ మెంబర్

–గాంధీభవన్ లో దీపా దాస్ మున్షి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన

– చింత ప్రవీణ్ కుమార్ "ఎన్నారై ఐఓసి యూఎస్ఏ మెంబర్"



వరంగల్, ఫిబ్రవరి 17 ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ప్రతినిధి:

శనివారం హైదరాబాద్ గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఐఓసీ యూఎస్ఏ మెంబర్ చింత ప్రవీణ్ కుమార్ "ఎన్నారై" అనంతరం చింత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి తో వరంగల్ పార్లమెంట్ టికెట్ కోసం ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు వివరించడం జరిగిందని అన్నారు. అందుకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి చింత ప్రవీణ్ కుమార్ ఎన్నారై టికెట్ హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ నెల 19న సోమవారం రాహుల్ గాంధీ ని లక్నో లో కలవడానికి సమయం ఇచ్చారని, వరంగల్ పార్లమెంట్ లో అభివృద్ధిని అడ్డుకునేలా ఎన్నెన్ని అవకతవకలు ఉన్నాయో రాహుల్ గాంధీ కి వివరించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీలో ఉంటానని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నుండి యువతరం ఆదరించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో చింత ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్యాదే నవీన్, కన్నాల రవికుమార్, హనుమకొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు






మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో గల ఆదరణ సేవ ఫౌండేషన్ లో తిరుమల శెట్టి రాధిక పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భోజనం అందజేసిన రాధిక కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు రాధిక కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు పెండ్లి రోజులు జరుపుకోదలచినవారు క్రింది నెంబర్ ను సంప్రదించగలరు.

ఇట్లు.

మధిర రెస్క్యూ టీం.ఆదరణ సేవ ఫౌండేషన్ 9963115303 నిస్సి.



# జిన్నారం మండలంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మార్వో, ఎంపీడీవో ఘనంగా సన్మానించిన ఎంపీపీ రవీందర్ గౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఫిబ్రవరి 17

ఇటీవల జిన్నారం మండలంలో నూతనంగా విధులు నిర్వహించడానికి వచ్చినటువంటి తహశీల్దార్ ఎమ్మార్వో ఎం.బిక్షపతి, ఎంపీడీవో అరుణా రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి,స్వాగతం తెలుపుతూ సన్మానించిన ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే కృష్ణ ఈ కార్యక్రమంలో జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు



ప్రజాగొంతుక/హుజురాబాద్

ఈ రోజు జమ్మికుంట పట్టణములో గాంధి చౌరస్తా వద్ద తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చెంద్రశేఖర్ రావు గారి జన్మదిన వేడుకలు హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడికౌశిక్ రెడ్డి గారి ఆదేశానుసారం .జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్.టంగుటూరు రాజకుమార్. మరియు ఎస్. సి. కార్పొరేషన్ చైర్మన్ బండ. శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలను ప్రాణంగా పెట్టి పోరాటం చేసిన మహనీయులు కేసీఆర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వైస్ చైర్మన్. దేశిని కోటి గారు. మరియు జమ్మికుంట కౌన్సిలర్లు. గాజుల భాస్కర్. దయ్యాల శ్రీనివాస్. శ్రీపతి నరేష్. మరియు టిఆర్ఎస్ నాయకులు. మనోహర్ రావు. లింగారావు. దిలీప్. భోగం వెంకటేష్. గుల్లి రమేష్. ముద్రగడ నవీన్. వాడు అధ్యక్షులు. బుర్ర శ్రీనివాస్. వీరస్వామి. రాజేష్. రాజేష్. జమీర్. మధుసూదనారెడ్డి. కోడం రాజు. జెకె.ఆవుల తిరుపతి పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

–ఎస్ సి కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు



ప్రజా గొంతుక గద్వాల టౌన్

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్ సి కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల లో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక పరిశీలన నిమిత్తం ధరూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు.విద్యార్థులకు వారానికి మూడు రోజులు ఇస్తున్న రాగి జావా ను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల తో సమావేశం నిర్వహించి 18 మార్చి 2024 నుండి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ కు మంచిగా చదివి వంద శాతం ఉత్తీర్ణత కావాలని సూచించారు.ఈ 30 రోజులు సెల్ ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలని, ప్రణాళిక బద్దంగా చదవాలని , తల్లిదండ్రులు క్రమం తప్పక పిల్లలను పాఠశాలకు పంపాలని, ఇంటిదగ్గర పిల్లలకు చదువుకునేందుకు ప్రశాంత వాతావరణం ఉండేటట్లు చూడాలి అని పేరెంట్స్ ను కోరారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వి.ఎస్.ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెంచారపు భరత్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ జిల్లా కేంద్రంలోని ఏకశిలా డిగ్రీ కళాశాల నందు మంగళంపల్లి రాజు అధ్యక్షతన వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్(వి.ఎస్.ఎఫ్) క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెంచారపు భరత్ రెడ్డి పాల్గొని వి.ఎస్.ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సంధ్భంగా చెంచారపు భరత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు దేశ నిర్మాణంలో ముఖ్య పాత్ర పోషిస్తారని,కావున జనగామ విద్యార్థులకు ఏ సహయమైన చేయడానికి సిద్ధమని తెలిపారు.జిల్లాలోని విద్యార్థులు అందరూ జనగామ జిల్లాకు మంచి పేరు వచ్చేలా పట్టుదలతో,ఉన్నత లక్ష్యంతో చదవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోంద్రా ప్రవీణ్,అనిల్ చౌహాన్,నాగుల పల్లి సంపత్,ఉపేందర్, యం.డి.రెహమాన్, క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన నీలం మధు ను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి అభినందించారు



ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ ఫిబ్రవరి 17

నీలం మధు ముదిరాజ్ చేరికతో కాంగ్రెస్ పార్టీకి నూతన ఉత్తేజం కలుగుతుందని నాయకులు తెలిపారు ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎప్పటినుంచో ఉన్నారని వారందరినీ కలుపుకొని పోయే దిశగా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు నా వెంట ఉండి నిలిచిన అనుచరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన తెలిపారు. మన ప్రభుత్వమే ఉందని ఎవరికి ఏ సహాయం కావాలన్నా చేసేందుకు నేనెప్పుడూ ముందుంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని ఆయన చెప్పారు. ఇప్పటికే కొన్ని అమలు చేశారని త్వరలోనే పూర్తిస్థాయిలో అమలు చేస్తారని తెలిపారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు మన ప్రభుత్వాన్ని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు, ఉన్నత లక్ష్యాలను పెంపొందించుకోవాలి

జనగామ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బైరి శ్రీనివాస్




ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు,ఉన్నత లక్ష్యాలను పె%శీ%పొదించుకోవాలని జనగామ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బైరి శ్రీనివాస్ అన్నారు.శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మకంచ నందు సెకండ్ ఇయర్స్ విద్యార్థుల కొరకు ఇంచార్జి ప్రిన్సిపాల్ శతి నందిని పటేల్ అధ్యక్షతన జరిగిన వీడ్కోలు సమావేశం లో ముఖ్య అతిధిగా వారు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో మంచి ఉత్తమ ఫలితాలు పొంది,ఉన్నత లక్ష్యం ఎంచుకోవడం మంచిదని కోరారు.ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా పరీక్షల నిర్వహణ అధికారులు ఆంజనేయరాజు,వేముల శేఖర్,కళాశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గట్టు వెంకటేశ్వర్లు,కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ వస్కుల శ్రీనివాస్,అధ్యాపకులు రామస్వామి,అఫ్జాల్,రంగన్న, శ్రీకాంత్ రెడ్డి,గణేష్,రజిత,ఇశ్రాత్ భాను,సబిహా బేగం,కాపర్తి శ్రీనివాస్, మరిపెల్ల రవిప్రసాద్,ప్రియదర్శిని, రేఖ మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

శంషాబాద్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దూడల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో




ప్రజా గొంతుక :రంగా రెడ్డి జిల్లా బ్యూరో, ఆర్ ఆర్ గౌడ్

శంషాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షులు దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ సుష్మా మహేందర్ రెడ్డి శనివారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ... ఉద్యమ నేత సంక్షేమ ప్రదాత లాంగ్ లీవ్ కెసిఆర్... ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలన్నారు. ప్రజా సమస్యలపై పోరాడేందుకు భగవంతుడు ఆయనకు శక్తిని సమకూర్చాలన్నారు. కెసిఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల్లో ఉన్నాయన్నారు. ఆయన తన ప్రాణం పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రం సాధించారన్నారు. అధ్యక్షులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు కౌన్సిలర్లు శ్రీకాంత్ రెడ్డి,అమృత సుధాకర్ రెడ్డి, మేకల వెంకటేష్, అజయ్ జాంగిర్ ఖాన్,కుమార్ మక్కురి శ్రీకాంత్ యాదవ్, కొనమల శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్ శ్రీనివాస్ గౌడ్ తాజ్ బాబా, ప్రసాద్, ప్రభాకర్, దీపా మల్లేష్, మంచార్ల శ్రీనివాస్, జ్ఞానేశ్వర్ యాదవ్,కృష్ణ, పవన్ గౌడ్, రాజు, నరేందర్ గౌడ్, సంతోష్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు పార్టీ వార్డ్ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి ఆధ్వర్యంలో చెక్కు పంపిణి

ప్రజాగొంతుక న్యూస్ రాయికల్



రాయికల్ మండల్ రామాజీపేట గ్రామానికి చెందిన బండి రాధ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులైన బండి శ్రీనివాస్ కి ప్రధానమంత్రి జీవనజ్యోతి ఆధ్వర్యంలో 2 లక్షల రూపాయల చెక్కును ఆర్ఎం ఆనందరావు బ్రాంచ్ మేనేజర్ పవన్ కుమార్ వివెల్ ఈ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఈ చెక్కు ను పంపిణీ చేయడం జరిగింది.

# ఇంటర్, పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

పరీక్షలు జరిగే ప్రదేశాలలో ఆ సమయానికి (144) సెక్షన్ అమలు

జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలో ఇంటర్మీడియెట్,పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టర్ మినీ సమావేశ మందిరంలో పరీక్షలపై సమీక్ష నిర్వహించారు.ఈ నెల 28 నుంచి మార్చి 16 వరకు జరిగే ఇంటర్ పరీక్షలకు 18 సెంటర్లలో మొదటి సంవత్సరంలో (4361),రెండవ సంవత్సరంలో (4776) మొత్తం (9137) మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు.అలాగే పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి జరుగుతాయన్నారు.41 సెంటర్లలో (6698) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు.ప్రతి 3-4 సెంటర్లకు ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ ను నియమించాలన్నారు.ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్ ఫోన్లు పరీక్ష కేంద్రాలకు అనుమతించరాదన్నారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా,ఎక్కడా కూడా తప్పులు దొర్లకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు.పరీక్ష కేంద్రాల్లో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు తాగునీరు, టాయిలెట్స్ సౌకర్యం వంటి అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు.పోలీస్ ఎస్కార్ట్ తో వెహికల్ లో పరీక్ష పేపర్లను తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎగ్జామ్ ప్యాడ్,పెన్, పెన్సిల్,రబ్బర్,హాల్ టికెట్లను మాత్రమే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించాలని అన్నారు.ప్రతి సెంటర్ కు ఇద్దరు కానిస్టేబుల్ ల్లతో బందోబస్తు నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు కాంపౌండ్ వాల్ లేని వాటికి బారికేడ్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు.విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి పరీక్ష కేంద్రంలో ఒక ఏఎన్ఎం,ఒక ఆశ వర్కర్ ను నియమించాలన్నారు.మండలాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బస్సుల సౌకర్యం కల్పించాలన్నారు.పరీక్ష రాసే విద్యార్థుల రూం ల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.ప్రిన్సిపల్ రూం ను సీఎస్ రూం కేటాయించాలన్నారు.సీసీ కెమెరాల పర్యవేక్షణలో పేపర్ల తనిఖీ నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎసిపి దామోదర్ రెడ్డి,డీఐఈఓ బి.శ్రీనివాస్,డీఈఓ రాము, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్,డి.పి.ఓ రంగా చారి,వివిధ శాఖల సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక ఫిబ్రవరి 17 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల కేంద్రంలో శనివారం నాడు బి ఆర్ ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యమ కాలమైనా పరిపాలన ప్రస్థానమైనా నిత్యం తెలంగాణనే శ్వాసించిన నాయకుడు కేసీఆర్ అని.రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీ గద్దెనే ఎదిరించి ఆత్మ గౌరవ పథకాన్ని ఎగరవేశారని.హక్కులు వాటాలకు అన్యాయం జరిగితే పోరుగలమై గర్జించుతారని సమర్థ నాయకత్వానికి చిరునామా తెలంగాణ ప్రజానికానికి అసలైన ధీమా అని తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోరే ఏకైక నాయకుడు కేసీఆర్ అని మరలా తిరిగి అధికారంలోకి వస్తారని రాష్ట్రమంతటా పడగలా కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి దొడ్డ రమేష్,సోయం వీరభద్రం,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు,ఎంపీటీసీ అజేయ్,దమ్మపేట టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ యార్లగడ్డ బాబు,రావుల శ్రీను,జలగం వాసు,పానుగంటి రాంబాబు,గాజుబోయిన యేసు,ఆటో శ్రీను,గాజుబోయిన,ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు, పండూరి వీరబాబు,పానుగంటి చిట్టి బాబు,శ్రీరాముల సత్యనారాయణ,ధర్మ,బండ్ల లక్ష్మయ్య,దారా జనార్ధన్, కొర్స వెంకటేష్, సోడెం గంగరాజు,బెక్కం వెంకటేశ్వరరావు, బుడే,నాగేశ్వరరావు,తుత రామకృష్ణ,అబ్దుల్ జిన్నా,చిన్ని,రాజ్ కుమార్,ప్రసాద్,కృష్ణ,రూపా రాంబాబు,వేణు,తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగొండ మండలం లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక ఫిబ్రవరి 17 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి గడ్డం వెంకటేష్

అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలో ప్రధాన సెంటర్ లో వున్న బి ఆర్ఎస్ పార్టీ దిమ్మె వద్ద మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు బి ఆర్ ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవాలని జరిగింది.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కొనకండ్ల వెంకటరెడ్డి మండల అధ్యక్షులు దారా వెంకటేశ్వరావు ప్రధాన కార్యదర్శి సంగొండ్ రాఘవులు టౌన్ పార్టీ అధ్యక్షులు సూరా వెంకటేశ్వర్లు సొసైటీ వైస్ చైర్మన్ వెంకట్ నారాయణ ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరావు జిల్లా నాయకులు మేడ మోహన్ రావు భూపతి రమేష్ దడిగల మల్లేష్ సొసైటీ డైరెక్టర్ రాందాస్ మండల నాయకులు గడ్డం శ్రీను గుగులోతు రమేష్ అనుమాల హనుమంతరావు పత్తిపాక చిన్న వెంకన్న పెద్ద వెంకన్న జిల్లా యువజన విభాగం బడికల శ్రవణ్ కుమార్ రామరాజు కే లోతు శ్రీను గుగులోతు శివపాండ్ల అంజన్ రావు కళ్లెం వెంకటేశ్వర్లు కొండ్రు నాగరాజు మంద అనిల్ గద్దల విజయ్ పోతురాజు రాజా దాసరి వెంకటేష్ ఎలమందల లక్ష్మీనారాయణ బీరకాయలు వెంకటేశ్వర్లు మల్లేష్ జంపుల రాంబాబు జానకి రాములు బాలు పోశం హనుమంతరావు బాటి రామారావు సుంకర రామారావు మల్లెం వెంకటేశ్వర్లు బషీర్ కొండ రవి జగన్నాథం గోపాల్ రావు మారుతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవాసదనములో అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు





సౌదీ అరేబియాలో ఉంటున్న గంధం సంజీవ్ మాధురి కుమార్తె గంధం ఆద్య పుట్టినరోజు సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు. గంధం ఆద్య మీరు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, మీకు మంచి ఆరోగ్యం, మంచి చదువు,మంచి జ్ఞానం, ఇవ్వాలని మానసిక దివ్యాంగ పిల్లల తరఫున దేవుని ప్రార్థిస్తున్నాము. గంధం సంజీవ్ మాధురి మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.

మదర్ థెరిస్సా సేవాసదనము
మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం, మధిర.
8328226423.

## అంగన్వాడీ కేంద్రాలలో స్వరక్ష డే



ప్రజా గొంతుక న్యూస్/ షేక్ షాకిర్ హాలియా

నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా సెక్టార్ పరిధిలోని హాలియా 1 వీరయ్యనగర్ అంగన్వాడీ కేంద్రాలలో స్వరక్ష డే ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది, ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తల్లి అవగాహనతో ఉండాలి,తమ పిల్లలకు తాము కూడా అన్ని విషయాలని తెలియపరచాలి,గురించి పిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు మరియు అక్రమ రవాణా అవగాహన కల్పించడం జరిగింది కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ రాజ్యలక్ష్మి,శోభ, హెల్పర్ ఇందిర,ఏఎన్ఎం కళావతి,ఆశ మహిళలు పాల్గొనడం జరిగింది.

## వృద్ధాప్యం ఎవ్వరికీ శాపంగా మారకూడదు

-సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి

వరంగల్, ఫిబ్రవరి 17 (ప్రజా గొంతుక):




గ్రేటర్ వరంగల్ నగరం లోని గొర్రెకుంట ప్రాంతంలోని ఆనంద వృద్ధాశ్రమాన్ని సందర్శించిన సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి, సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రమౌళి, సెక్రటరీ దేవాచారి, సరళ, ఎండి సిరాజుద్దిన్ ట్రిబ్యునల్ కోర్టు గురించి అవగాహన కల్పించేందుకు వయోవృద్ధుల 2007చట్టం 2011సవరణల గురించి ఆన%శీ%ద ఆశ్రయ వరిష్ఠ పౌరులకు తెలియజేయడం జరిగింది. ఆశ్రయ నిర్వాహకులు అయిన డా. ఈటెల సమ్మన్న ఇతర సంబంధిత వారితో వివరంగా సంప్రదించి 2007యాక్ట్ వివరాల గురించి తెలిపి ఆశ్రయ నివాసితులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ.. నిజానికి ఈ ఆధునిక కాలంలో పిల్లలు వృత్తి రీత్యా విదేశాల్లో లేదా వేరుగా తల్లిదండ్రులకు దూరంగా ఉంటుండటంతో వృద్ధులకు వృద్ధాప్యం భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. ఇలాంటి తరునంలో వృద్ధాశ్రమాలు కొంత సేద తీరుస్తున్నయని అన్నారు. సీనియర్ సిటిజన్స్ కి వరం ట్రిబ్యునల్ బెంచ్ అన్నారు. సీనియర్ సిటిజన్స్ కి ఏ సమస్యలు వచ్చినా ట్రిబ్యునల్ బెంచ్ కి ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనను అనుసరించి వృద్ధాశ్రమాలు నడపాలని అన్నారు. వృద్ధాశ్రమానికి తన సహాయ సహకారాలు ఎప్పుడికి ఉంటాయని, వృద్ధాప్యము ఎవరికి శాపంగా మార కూడదని అన్నారు. వృద్ధులు తమకు ఏ చట్టాలు ఉన్నాయని తెలిసికొని తమ హక్కులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఈటెల సమ్మన్న, డాక్టర్ చంద్రమౌళి, వి దేవాచారి, సరళ, సిరాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలి శిక్షణ శిబిరంలో జెండా ఆవిష్కరణ

-ప్రజా కళలను కాపాడుకుందాం
-తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా నిర్మాణ బాధ్యుడు గన్నారపు రమేష్
-తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా అధ్యక్షుడు దామెర కృష్ణ

**వరంగల్, ఫిబ్రవరి 17 (ప్రజా గొంతుక):**

శనివారం నెక్కొండ లో ప్రజానాట్యమండలి శిక్షణ శిబిరాలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా నిర్మాణ బాధ్యుడు గన్నారపు రమేష్ హాజరై ప్రజానాట్యమండలి జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ..



కళకోసం కాదు కళప్రజల కోసం అని నమ్మి ఎంతోమంది ప్రజా కళాకారులు క్రోవర్తిలా కరిగిపోతూ.. సమాజానికి వెలుగునిస్తూ. వారు మాత్రము చాలీచాలని జీవితాలతో బ్రతుకులు ఎల్ల దీస్తున్నారు. సమాజానికి కళలు జీవితంలో అంతర్భాగమేనని అంతరించిపోతున్న ప్రజా కళలను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. పల్లె సుద్దులు, గొల్ల సుద్దులు, ఉగ్గ కథ, బుర్రకథ, పద్య నాటకాలు అంతరించి పోతున్న తరుణంలో కళాకారులను వెలికి తీసి అభ్యుదయ భావాలు గల దేశభక్తి ఇమిడించి దుష్ప్రవర్తన వైపు వెళ్లకుండా యువతను మంచి మార్గంలో నడిపించే ఉద్దేశంతో ఈ శిక్షణ శిబిరాలు ఉపయోగపడుతుందని అన్నారు. సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందీక చెన్నకేశవులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత కళలు అంతరించిపోతున్న నేపథ్యంలో కళలను వారికి అణువ హించ్చి బ్రాహ్మణీయ బావజాలం వైపు వెళ్ళనీయకుండా యువతను పోరాటాల వైపు మళ్ళించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ శిబిరము ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా అధ్యక్షుడు దామెర కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంపల్లి నరేష్, జిల్లా కళాకారులు ఏ సుమలత, మైదం యాకయ్య, నీరేటి రజిత, ఎండి ఫయాజ్, సింగం వెంకటలక్ష్మి, గబ్బెట ఎల్లయ్య, పేరం ఎల్లమ్మ, సావిత్ర, కనుకుల లక్ష్మి, రేణుక, మనుబోతుల ఉప్పలయ్య, భోగి వెంకన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ లో అట్టహాసంగా సేవాలాల్ జయంతి వేడుకలు

- సేవాలాల్ జయంతిని సెలవు దినం గా ప్రకటించడం బంజారాలందరకి దక్కిన గౌరవం.
- బీపీ నాయక్.

**ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు**



బంజారాల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలోని గల రైతు వేదిక ఆవరణంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటుచేసిన సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత బీపీ నాయక్. మరియు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్థానిక ఎమ్మార్వో, ఆర్ ఐ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ సైదా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ మధుబాబు, వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్, మాజీ జడ్పిటిసి కొండ, బిజెపి నేత గుగులోత్ నాగేశ్వరరావు,గిరిజన సంఘ నేతలు గుగులోత్ పంత్, గుగులోత్ కిషోర్ లు పాల్గొన్నారు. మొదటిగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం గిరిజనుల ఆచారం ప్రకారం భోగ్ బండార్ నిర్వహించి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం వారు చూపించిన మార్గం ఆదర్శనీయమని, సేవాలాల్ జయంతి దినోత్సవాన్ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించడం హర్షనీయమని, బంజారాహిల్స్ లో బంజారా భవన్, ట్యాంకు బండి పై సేవాలాల్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని, గిరిజన సమస్యల పరిష్కారానికి స్పెషల్ లోకయుక్త కోర్టును ఏర్పాటు చేయాలని, రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేయాలని, గిరిజన ఆచార వ్యవహారాలను, సాంప్రదాయాలను కట్టుబాట్లను కాపాడే విధంగా ప్రణాళికలు చేయాలని, గిరిజన ఆలయాల్లో ధూప దీప నైవేద్య కార్యక్రమాల సంఖ్యను పెంచాలని, ఐక్యతతో గిరిజన సమాజం మరింత అభ్యున్నతి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. సంఘ పెద్దలు, భానోత్ శ్రీను,గుగులోతు రామకృష్ణ, రూప్లా నాయక్, భూక్య సైదులు, బానోత్ శ్రీనివాస రాథోడ్, కోటేశ్వరరావు,గుగులోత్ శ్రీను, భూక్య రమేష్ నాయక్, రాజు నాయక్ ( రైస్ వెండర్) బాదావత్ సూర్య, వేణు, భూక్య గోపి, ఠాగూర్ వెంకటేశ్వర్లు, గుగులోతు గోపి, దుర్గా, త్రివేణి నాయకులు పాల్గొన్నారు.

# దేవాలయం ప్రాంగణంలో భక్తులకు అన్నదానం



**ప్రజా గొంతుక గద్వాల టౌన్**

ఆదిశిల క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా దేవాలయంలో విశిష్ట పూజలు నిర్వహించారు. వాల్మీకి పూజారులు, అర్చకులు ఆధ్వ ర్యంలో అభిషేకము నిర్వహించి అలంకార సేవ, మంగళ హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దెలబండ గ్రామానికి చెందిన నర్సింహులు అనే భక్తుడు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అరవిందరావు, చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర రావు, వీరారెడ్డి, పద్మారెడ్డి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ సందర్శన

- ఏసీపీ జి. కృష్ణ




**ప్రజా గొంతుక పెద్దపల్లి :**

ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ స్పష్టం చేశారు. శనివారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసీపీ రికార్డులు తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, పరిసరాలు పరిశీలించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ నందు 5ఎస్ , ఫంక్షన్ వర్టీకల్స్ అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో వర్టికల్స్ వారిగా వారి విధులు అడిగి తెలుసుకొన్నారు. శాంతి భద్రతలు చాలా ముఖ్యమని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. చట్ట వ్యతిరేక కార్యక లాపాలపై నిఘా పెట్టాలని సూచించారు. సామజిక మాధ్యమాలలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అలాగే డ్రగ్స్ నియంత్రించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా నేరాలు ఎక్కువ నమోదవుతున్నాయో వాటి నియంత్రణకై దృష్టి పెట్టాలన్నారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు ముమ్మరం చేయాలని, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు. అదేవిధంగా విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తూ..పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచాలన్నారు.ఏసిపి వెంట సుల్తానాబాద్ సిఐ జగదీష్ ఎస్సై లు వినీత. శ్రీధర్ పాల్గొన్నారు.

# బొగ్గు రవాణాలో రికార్డుల పరంపరను కొనసాగిస్తున్న కొత్తగూడెం ఏరియా

**ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 17 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,**




సింగరేణి కాలరీస్ 2024 ఫిబ్రవరి 15 వరకు కొత్తగూడెం ఏరియాలో బొగ్గు రవాణా రైలు మార్గం ద్వారా 2,710 రేకుల బొగ్గు రవాణా చేయడం జరిగింది తద్వారా గత ఆర్థిక సంవత్సరం 2022-23 మొత్తంలో రైలు మార్గం ద్వారా 2,702 రేకుల బొగ్గు రవాణాను 45 రోజుల ముందుగానే అధిగమించడం జరిగింది.

ఈ రికార్డు బొగ్గు రవాణాలో ప్రధానంగా జే.వి.ఆర్ సి.హెచ్.పి నుండి 2,200 రేకుల బొగ్గు రవాణా జరగగా ఆర్.సి.హెచ్.పి నుండి 510 రేకుల బొగ్గు రవాణా చేసి ఇప్పటివరకు మొత్తం 2,710 రేకుల బొగ్గు రవాణా చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మాట్లాడుతూ ఈ స్థాయిలో బొగ్గు రవాణా రికార్డును సాధించడంలో భాగస్తులు అయినటువంటి ఉద్యోగులకు, అధికారులకు మరియు యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది అలాగే ఇదే స్ఫూర్తితో ఈ ఆర్థిక సంవత్సరంలో రోజులు కూడా బొగ్గు రవాణా చేసినట్లయితే ఆర్థిక సంవత్సరం 2019-20 లో అత్యధికంగా బొగ్గు రవాణా 2,752ను కూడా అధిగమించవచ్చని ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం రక్షణతో ఈ యొక్క బొగ్గు రవాణాను చేసి సింగరేణిలోనే కొత్తగూడెం ఏరియాను బొగ్గు రవాణాలో మొదటి స్థానంలో ఉండేలా మరియు ఇదేవిధంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా సాదించి కంపెనీ పురోగాభివృదికి కృషిచేయాలని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది.

# తెలంగాణ భవన్ లో కేసీఆర్ జన్మదిన వేడుకలు

పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు జంగిటి రాజు

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**

హైదరాబాద్ తెలంగాణ భవన్ లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అభివృద్ధి ప్రదాత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అట్టి వేడుకలలో బచ్చన్నపేట మండలం బిఆర్ఎస్ నాయకులు జంగిటి రాజు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ,మాజీ సీఎం కేసీఆర్ హయాంలో ప్రతి ఇంట వెలుగులు నింపారని ,అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఇంటింటికి చేరే విధంగా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి. గిరి.హై కోర్ట్ అడ్వకేట్ లలిత రెడ్డి పాల్గొన్నారు.




# 14 సంవత్సరాల సుదీర్ఘకాలం రాజీలేని పోరాటం తెలంగాణ రాష్ట్రం

తెలంగాణ రాష్ట్రం సాధించిన కేసీఆర్ కి జన్మదిన వేడుకలు
మహేశ్వరం పార్టీ అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు



**ప్రజా గొంతుక// ప్రతినిధి// మహేశ్వరం// ఫిబ్రవరి 17**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో 14 సంవత్సరాల సుదీర్ఘకాలం రాజీలేని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించిన మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఒక పండుగ వాతావరణాన్ని తలపించేలా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంగోతు రాజు నాయక్ అలాగే కార్యవర్గ గ్రామ శాఖ అధ్యక్షులు దుద్దు కృష్ణ యాదవ్,కార్యవర్గ సభ్యులు పిఎస్సిఎస్ వైస్ చైర్మన్ డైరెక్టర్ కో ఆప్షన్ సభ్యులు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు సబితమ్మ అభిమానులు ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లను పరిశీలన

-ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్



**ప్రజా గొంతుక /గోదావరిఖని ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా గోలివాడ సమ్మక్క సారమ్మ జాతర సమయం సమీపిస్తున్న నేపథ్యంలో శనివారం రోజున గోలివాడ వద్ద సమ్మక్క సారమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ ...ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ.. సమ్మక్క సారమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని అన్నారు.లక్షల మంది భక్తులు రానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు.

# మహేశ్వరం ఏసిపి ఉమా మహేశ్వర్ రావును కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏసీపీ ఉమామహేశ్వర రావునీ కలవడం జరిగింది



**ప్రజా గొంతుక //ప్రతినిధి //మహేశ్వరం// ఫిబ్రవరి 17**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం ఏసీబీ గా పదోన్నతులు పొందిన ఉమామహేశ్వరరావు నీ మర్యాదపూర్వకంగా మహేశ్వరం మండల్ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ఆధ్వర్యంలో కలిసి మహేశ్వరం మండలకాంగ్రెస్ పార్టీ తరఫున హార్దిక శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి కాకి యాదగిరి గత గుడి జంగయ్య చింపంగి ప్రవీణ్ గదకూటి హరికృష్ణ జి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన మండల కాంగ్రెస్ నాయకులు

**ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు**

రొంపిమర్ల గ్రామంలో స్థానిక శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో ఎన్ఆర్ఈజీఎస్ నుండి 8 లక్షలు మంజూరు చేయగా భూమి పూజ చేసి పని ప్రారంభించిన మదిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ గోల్లమందల సునీత శ్రీనివాస్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర్ రెడ్డి పట్టణ కౌన్సిలర్ కోనా దనికుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్ణాటి రామారావు నిడమానూరు వంశీకృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య తల్లపురెడ్డి సత్యనారాయణ రెడ్డి తల్లపు రెడ్డి కోటిరెడ్డి ఒబుల మొగలా రెడ్డి షేక్ సైదులు షేక్ నాగుర్ శీలం వెంకటరెడ్డి శీలం పుల్లారెడ్డి రావుట్ల కంతాచారి తాల్లపు రెడ్డి నారాయణ రెడ్డి ములుగు వెంకట చారి తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనుల భూములను కాపాడండి

- పాల డైరీ కి వ్యతిరేకం కాదు
- పేద రైతు గిరిజనలకు నష్టం జరగకూడదు.
- మాజీ జెడ్పిటిసి బానోతు కొండ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

బోనకల్ మండలంలో గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన భూములను కాపాడాలని మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ బోనకల్ తాసిల్దార్ పొన్నం చందర్ ను కోరారు. శనివారం గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమం ప్రభుత్వం అధికారికంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక రైతు వేదికలో జరిగిన సభలో మాజీ జడ్పిటిసి బానోతు కొండ మాట్లాడుతూ... గతంలో గిరిజనులకు ప్రభుత్వం సాగు చేసుకునేందుకు బోనకల్ నుండి ఆలపాడు వెళ్లే రోడ్డులో కొంతమంది గిరిజనులకు సాగు భూమిని ఇచ్చి పట్టాలు కూడా ఇచ్చిందని కానీ అది సౌడు భూమి కావడంతో పంట సరిగా పండక కొంతమంది ఖాళీగా ఉంచారని, అదే తరుణంలో తెలంగాణ ఏర్పడక ముందు కాంగ్రెస్ పార్టీ హయాంలో మధిర ఎమ్మెల్యే బట్టి విక్రమార్క ఉన్నప్పుడు ఆ భూముల్లో పాల డైరీ తెస్తానంటూ కొంతమంది భూములను తీసుకొని అక్కడ శంకుస్థాపన చేయటం జరిగిందని అన్నారు. అప్పుడు ఆ క్రమంలో ఎవరికైతే భూమి నష్టం జరుగుతుందో ఆ భూమికి బదులు మరొక చాట భూమి కల్పించి పాల డైరీలో ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చినట్లు బానోతు కొండ తెలిపారు. ఆ తర్వాత క్రమంలో తెలంగాణ వచ్చిన తర్వాత అక్కడ పాల డైరీ రాలేదని, తదుపరి కొంతమంది గిరిజన రైతులు సాగు చేసుకుంటున్నారని కొండ పేర్కొన్నారు. కానీ మరలా ఇప్పుడు భట్టి విక్రమార్క పాల డైరీ కోసం పరిశీలిస్తున్నట్టు సోషల్ మీడియా ద్వారా తెలిసిందని, మేము పాల డైరీ కి వ్యతిరేకం కాదని కానీ భూమి కోల్పోతున్న గిరిజన రైతులకు మరొకచోట భూమి ఇచ్చి పాల డైరీలో ఉద్యోగం కల్పించి బట్టి విక్రమార్క ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, దానికి అధికారులు కూడా సహకరించాలని తాసిల్దార్ చందర్ ను మాజీ జడ్పిటిసి బానోతు కొండ కోరారు. రెక్కాడితే గాని డొక్కాడని గిరిజన రైతులు భూమిని నమ్ముకుని బతుకుతున్నారని వారికి నష్టం జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రజాప్రతినిధులతో పాటు అధికారుల పై కూడా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ పొన్నం చందర్, ఆర్ ఐ గుగులోతు లక్ష్మణ్, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, మాజీ సర్పంచ్ సైదా నాయక్, గిరిజన నేతలు గుగులోతు పంతు నాయక్, గుగులోతు నాగేశ్వరరావు, బానోత్ శ్రీనివాసరావు, గుగులోతు స్వామి, గుగులోతు నరేష్, భూక్యా పిచ్చేశ్వరరావు నాయక్,( బీపీ నాయక్) భూక్య సైదా, బానోతు మురళి , గుగులోతు శ్రీను తదితరులు గిరిజనులు పాల్గొన్నారు.



## 130 డివిజన్ సుభాష్ నగర్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.







ప్రజా గొంతుక న్యూస్ కుత్బుల్లాపూర్/ మేడ్చల్ మల్కాజ్గిరి/బ్యూరో చీఫ్ పెలిమెల్లి సురేష్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి సహకారంతో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో. 130 డివిజన్ సుభాష్ నగర్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక. డివిజన్ అధ్యక్షుడు సోమన్న గారి శ్రీధర్ రెడ్డి. వర్కింగ్ ప్రెసిడెంట్ గా హరి కిరణ్ ఆకుల. ప్రధాన కార్యదర్శిగా ద్వారంపూడి నాగిరెడ్డి. కోశాధికారిగా బి విజయభాస్కర్ రెడ్డి. వైస్ ప్రెసిడెంట్లు గా. ఎస్ చందు. ఓ వినోద్ కుమార్. పి రవీందర్ రెడ్డి. ఎండి యూసుఫ్. కదం రాహుల్. డి నాగేశ్వర్ రెడ్డి. సెక్రటరీలుగా సిహెచ్ గ్యాస్ ఫర్. కొమరయ్య. ఎండి యూసఫ్. ఏ శేఖర్ రెడ్డి. జాయింట్ సెక్రెటరీలుగా జి అనిత. ఫజియా. జి బాలాజీ గౌడ్. స్వాతి. టి లక్ష్మి. ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అంజిరెడ్డి. ఎన్ జగదీష్. ఎస్డి అప్సర్. కే శ్రీనివాస్. సంతోషి. బి రవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తని ఇలానే పార్టీ గుర్తిస్తుందని రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో అధిక మెజార్టీ తో మల్కాజ్గిరి సీటు దక్కించుకునే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు ముందుకు సాగాలని తెలిపారు.

## ఎస్ ఎస్ సి ఇంటర్నల్ మార్కుల పరిశీలన



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ఎస్ ఎస్ సి ఇంటర్నల్ మార్కుల పరిశీలన

మండల నోడల్ అధికారి బి.రవికుమార్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ సి ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్ టీం సభ్యులు బి. శ్రవణ్ కుమార్ ,కే.ఇమ్మానుయే మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించారు. మార్చిలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలకు అనుగుణంగా పాఠశాలల్లో కేటాయించిన ఇంటర్నల్ మార్కుల రికార్డులు తనిఖీ చేశారు. రికార్డుల ప్రకారంగా మార్కుల నమోదును పరిశీలించారు కొన్నిచోట్ల వ్యత్యాసాలను గుర్తించి పలు సూచనలు చేశారు. విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదవ తరగతి పరీక్షల మార్కుల కేటాయింపు పగడ్బందీగా జరగాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పెద్ద కురుపోలు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి, కేజీబీవీ స్పెషల్ అధికారి, సి ఆర్ పి రమేష్, తదితరులు పాల్గొన్నారు

## డేగల సూర్యం భౌతికాయానికి నివాళులర్పించిన సిపిఐ నాయకులు



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం

నరసాపురం గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు డేగల సూర్యం భౌతిక కాయానికి సిపిఐ నాయకులు నివాళులర్పించారు. దుమ్ముగూడెం సొసైటీ చైర్మన్ ఎల్లారెడ్డి డేగల సూర్యం భౌతికకాయంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ రావులపల్లి నాగభూషణం నాయకత్వంలో ఎన్నో ఉద్యమాలలో పాల్గొని కమ్యూనిస్టు పార్టీ లక్ష్యాలు సిద్ధాంతాల కోసం పనిచేస్తూ ఆనాటి నుండి తన తుది శ్వాస విడిచే వరకు సిపిఐ పార్టీలోనే కొనసాగారని, అటువంటి నాయకుడు డేగల సూర్యం మృతి పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అమరవాది శంకర్ తాటిపూడి రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో శనివారం నాడు బి ఆర్ ఎస్ పార్టీఅధినేత,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు జనగమ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ కాలమైనా పరిపాలన ప్రస్థానమైనా నిత్యం తెలంగాణనే శ్వాసగా శ్వాసించిన నాయకుడు కేసీఆర్ అని.రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీ గద్దేనే ఎదిరించి ఆత్మ గౌరవ పథకాన్ని ఎగరవేశారని.హక్కులు వాటాలకు అన్యాయం జరిగితే పోరుగలమై గర్జించుతారని, సమర్థ నాయకత్వానికి చిరునామా తెలంగాణ ప్రజానికానికి అసలైన ధీమా అని తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోరే ఏకైక నాయకుడు కేసీఆర్అనిఅన్నారు.రాష్ట్రమంతటా పడగలా కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారని అన్నారు.ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి పిఎసిఎస్ చైర్మన్ పూర్ణచందర్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి,




ఈదులకంటి ప్రతాపరెడ్డి ,గుర్రపు బాలరాజు, సిద్ధిరాంరెడ్డి, నరేందర్ , గోపి, ఆజాం, తదితరులు పాల్గొన్నారు.

## పోచన్న పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీ ఎన్నిక

- గ్రామ యూత్ కమిటీ అధ్యక్షులుగా సీపతి అనీల్ కుమార్

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేటమండలంలోని పోచన్నపేట కాంగ్రెస్ గ్రామ యూత్ కమిటీ ఎన్నిక గ్రామ శాఖ అధ్యక్షులు ఆకిరెడ్డి శ్రీధర్ , గ్రామ నూతన కమిటీ సమక్షంలో యూత్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికలో యూత్ అధ్యక్షుడు గా సీపతి అనీల్ కుమార్ , ఉపాధ్యక్షుడు గా నీల అజయ్ , నల్ల నిఖిల్ , ప్రధాన కార్యదర్శి దూడల బాలు , కోశాధికారి నిలిగొండ సాయి పవన్ , సహాయక కార్యదర్శి గా ఎంజాయ్ , ఇంజా రుత్విక్ , కార్యవర్గ సభ్యులు గా మల్యాల శివకుమార్ , దంతూరి అజయ్ , నీల విజయ్ , సిక రాకేష్ , యూత్ కమిటీ కార్యవర్గ సభ్యులు పలువురు పాల్గొన్నారు.



## షాద్ నగర్ పట్టణంలో ఘనంగా తెలంగాణ మాజీ సిఎం జన్మదిన వేడుకలు

- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎం.ఎస్.నటరాజన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ
- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్




షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ జాతిపిత, అపర భగీరథుడు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను షాద్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎం.ఎస్.నటరాజన్ ఆధ్వర్యంలో పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించాడని, కేసీఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్థిలాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చెట్ల పావని నరసింహ, ప్రేమలత యుగంధర్, చింటూ, పిల్లి శారద శేఖర్, జూపల్లి కౌసల్య శంకర్, మాధురి నంద కిషోర్ నాయకులు సలీం, రవి యాదవ్, నందిగామ శ్రీను, రాఘవేందర్, శివాజీ నాయక్ బీఆర్ఎస్ యువత విభాగం నాయకులు గుండు అశోక్, కొండ మల్లేష్, కావలి అశోక్, కల్వగురి వెంకటేష్, శీలం శ్రీకాంత్, రవి కిరణ్, సుమిత్, గంగ్రాతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ కే ఫౌండేషన్ మెగా జాబ్ మేళా కరపత్రం ఆవిష్కరణ

మాజీ సిఎల్పి నేత,మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ షేక్ షాకిర్ నాగార్జునసాగర్ నియోజకవర్గం

నిడమనూరు మండలం మారుపాక గ్రామం లో ఏ కే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో హాలియా పట్టణంలోని పెన్షనర్స్ భవన్ లో 20-02-2024 మంగళవారం నాడు వివిధ కంపెనీల చే నిర్వహించతలపెట్టిన మెగాజాబ్ మేళా కరపత్రాన్ని ఆవిష్కరించిన మాజీ సిఎల్పి నేత, మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గం లో నిరుద్యోగ యువత కి విద్య,ఉద్యోగావకాశల కల్పనలో ఎన్నో విన్నుత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న కట్టెబోయిన అనిల్ కుమార్ సేవలు అభినందనీయం అని తెలిపారు,ఈ మెగాజాబ్ మేళా ని నియోజకవర్గం లోని యువతి యువకులందరూ సద్వినియోగం చేసుకోవాలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి గారు,సీనియర్ నాయకులు రంగాశాయి రెడ్డి, కౌన్సలర్ యడవెల్లి నరేందర్ రెడ్డి,మేరెడ్డి వెంకాట్రావు రెడ్డి, నిడమనూరు మండల పార్టీ అధ్యక్షులు అంకతి సత్యం,ఉన్నం చిన్న వీరయ్య కొండా శ్రీనివాస్ రెడ్డి, వివేక్ రెడ్డి, తిమ్మాపురం మాజీ ఉపసర్పంచ్ తుమ్మరగోటి రమేష్, మన్నెం కోటి, రావుల రాము యాదవ్ శేఖర్ గౌడ్,మోకారాల అనిల్, తుమ్మరగోటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారు

- పట్టించుకునే నాధుడే లేడా....
- కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఎర్ర నవీన్ కుమార్

ప్రజా గొంతుక// ప్రతినిధి// మహేశ్వరం// ఫిబ్రవరి 17

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్పేట్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో వాటర్ ప్రాబ్లం మరియు బాత్రూమ్స్ ప్రాబ్లం చాలా పెద్ద సమస్యగా మారింది చిన్నపిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారు ఇంకా ఎన్నో ప్రాబ్లమ్స్ ఉన్నాయని దయచేసి గ్రామ సెక్రెటరీ తెలియజేయమనగా మీరు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము సెక్రటరీ ఈ యొక్క సమస్యలు పరిష్కరించకపోతే మేము ఎమ్మార్వో విజయలక్ష్మి మరియు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కేఎల్ఆర్ దగ్గరికి పోవడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అమీర్పేట్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఎర్ర నవీన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎరుకల రాజు పాల్గొన్నారు



# ఈనెల 21 నుండి శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజా గొంతుక గద్వాల టౌన్

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల కేంద్రంలోని కోటలో వెలిసిన శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 21 నుండి 27 వరకు జరుగుతాయని మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం నిర్వాహకులు తెలిపారు. మంత్రాలయ శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు 1008 శ్రీశ్రీ సుబుదేంద్రతీర్థ శ్రీపాదుల వారి ఆదేశానుసారం 21న మూలవిరాట్ కు నిత్య విశేష ఫల పంచామృత అభిషేకం, పుష్పాలంకరణ, పుణ్యాహావచనము, అంకురార్పణము, దేవత ఆహ్వానం, దీక్ష వస్త్రం, కళశ, గోపూజ, ధ్వజారోహణం, ధాన్య పూజ, శేష వాహనంపై ఆలయ ప్రాకారమునందు ఊరేగింపు ఇట్టి కార్యక్రమాలకు శాశ్వత సభ్యులు మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. అలాగే 22వ తేదీన పంచామృతాభిషేకం శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి కళ్యాణోత్సవం సాయంత్రం నాలుగు గంటలకు జరుగుతుందని అనంతరం మయూర వాహనంపై ఊరేగింపు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, బండ్ల జ్యోతి హాజరవుతారని తెలిపారు. 23న మంత్రాలయ శ్రీ శ్రీ రాఘవేంద్ర స్వామి పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్రతీర్థ శ్రీపాదుల వారి ఆధ్వర్యంలో విశేష ఫల పంచామృతాభిషేకం అనుగ్రహ సందేశం సాయంత్రం గరుడ వాహనంపై లింగం బావి నందు తెప్పోత్సవం ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ బియస్ కేశవ్ హాజరుకానున్నట్లు తెలిపారు. అలాగే 24వ తేదీ పౌర్ణమి శనివారం పంచామృతాభిషేకం, వ్రతాంగ హోమం, అభిషేకం, తులాభారం, పులిహోర కోట, శ్రీశేషదాసులు, రాఘవేంద్ర భజన మండలి వారిచే హరినామ సంకీర్తనలు. చేరెల్లి వీధిలోని రాఘవేంద్ర స్వామిని మఠం నుండి కోట చెన్నకేశవ స్వామి దేవాలయం వరకు ప్రహల్లాద రాజుల ఊరేగింపు జరుగుతుందని, రాత్రి 10 గంటలకు శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి వారి మహారథోత్సవం కార్యక్రమానికి భజనలు చండీవాయిద్యాలు కోలాటాలు, బాణాసంచ ఉన్న కార్యక్రమాలు జరుగుతాయని ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య హాజరుకానున్నట్లు తెలిపారు. అలాగే 25,26, 27 తేదీలలో ప్రత్యేక పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు, దేవతా విసర్జన ఇట్టి కార్యక్రమాలకు మాజీ మంత్రి డీకే అరుణ భరత సింహారెడ్డిహాజరుకానున్నట్లు వారు తెలిపారు. ఇట్టి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.



# జాతీయ రెజ్లింగ్ పోటీల్లో విజేతగా నిలవాలి

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపెల్లి :

ఫిబ్రవరి 28 నుంచి పంజాబ్ రాష్ట్రం పటియాలలో నిర్వహించే జాతీయస్థాయి జూనియర్స్ రెజ్లింగ్ పోటీలలో విజేతగా నిలవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేటకు చెందిన సాయి తేజ ఫిబ్రవరి 7, 8 తేదీలలో హన్మకొండలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్– 20 రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో పెద్దపల్లి జిల్లాకు ప్రాతినిధ్యం వహించి, గ్రీకో రోమన్ 82 కేజీల విభాగంలో అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించి స్వర్ణ పతకాన్ని సాధించడం తో పాటు జాతీయస్థాయి జూనియర్స్ రెజ్లింగ్ పోటీలలో పాల్గొనేందుకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సాయి తేజ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 28 నుండి పంజాబ్ రాష్ట్రంలోని పటియాలలో జరిగే జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలో పాల్గొనే తెలంగాణ జట్టుకు పెద్దపల్లి జిల్లా రెజ్లర్ సాయి తేజ ఎంపిక కావడం సంతోషకరమని అన్నారు. రాష్ట్ర స్థాయిలో స్వర్ణ పతకాన్ని సాధించి పెద్దపల్లి కీర్తిని ఇనుమడింపజేసిన సాయి తేజను, ప్రోత్సహిస్తున్న పెద్దపల్లి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహ్మద్ రఫీ, ఎం.వంశీకృష్ణలను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో రెజ్లింగ్ క్రీడాభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని, సాయి తేజను స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలోని క్రీడాకారులు రెజ్లింగ్ క్రీడలో మరింతగా రాణించాలని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ కోశాధికారి శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శి ఎం.వంశీకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్లకు కేటాయించిన నిధులు మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

వివిధ డివిజన్లకు కేటాయించిన నిధులను మేనేజర్ నాగేష్ బాబు సమావేశంలో ప్రవేశపెట్టారు



ప్రజా గొంతుక// ప్రతినిధి// మహేశ్వరం// ఫిబ్రవరి 17

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సాధారణ సమావేశంలో పాల్గొన్న మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అధ్యక్షతన వహించి ఈ సమావేశంలో వివిధ డివిజన్లకు కేటాయించిన నిధులను మేనేజర్ నాగేష్బాబు సమావేశంలో ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ కమిషనర్ జి రఘు కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ యాత్రను జయప్రదం చేయండి

– బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ.

ప్రజా గొంతుక గద్వాల టౌన్.



బీజేపీతోనే భారతదేశ అభివృద్ధి సాధ్యం అని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ అధిష్టానం సూచనలతో ఈనెల 20 నుంచి మహబూబ్నగర్ పార్లమెంట్ పరిధిలో విజయ సంకల్ప్ బస్సుయాత్ర చేపట్టినట్టు తెలిపారు. మక్తల్ నియోజకవర్గం లోని కృష్ణా మండలం నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర రోజుకి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల చొప్పున మూడు రోజుల పాటు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలోని అన్ని మండలాల మీదుగా ఈ యాత్ర కొనసాగుతుందన్నారు.

యాత్ర ప్రధాన అజెండా

బీజేపీ చేపట్టిన ఈ విజయ సంకల్ప్ బస్సు యాత్రలో కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పారదర్శకమైన పాలనా తీరును ప్రజలకు ఈయాత్రలో వివరిస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల వేళ బీజేపీ చేపట్టిన ఈ బృహత్తర కార్యాక్రమం విజయ సంకల్ప్ బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ యాత్రలో మహబూబ్నగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాల నుంచి ప్రజలు , మహిళలు, బీజేపీ ముఖ్యనాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## కెసిఆర్ జన్మదినం పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం పురస్కరించుకొని గజ్వేల్ న్యూరో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొన్నే గ్రామానికి చెందిన బింగి ఇంద్రను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం 5000 ఐదువేల రూపాయలు కొడురు శివకుమార్ గౌడ్ ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ పాలనలో పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన బిఆర్ఎస్ ప్రభుత్వం మని అన్నారు. వారి నాయకత్వంలో రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ జండా ఎగరడం లక్ష్యంగా అందరం కృషి చేయాలని తెలియజేశారు.

## ఎవరిది తప్పు..?

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి




తప్పు ఎవరిది?
యువతభవిష్యత్తు నాశనమౌతుంటే
మారకద్రవ్యాల మత్తులో
విధ్వంసమౌతుంటే
తప్పు ఎవరిది..?
తప్పొప్పులు చెప్పాల్సిన
తల్లిదండ్రులే తప్పులు చేస్తుంటే
చూసి చూడనట్లు నటిస్తూ
తమ పిల్లల భవిష్యత్తును నరకంగా మారుస్తున్నారు,
మోటారు బైకు,సెల్ ఫోన్లను
కొని ఇస్తూ తమ పిల్లలను తామే నాశనం చేస్తున్నారు,
ఏమవుతుంది పిల్లల భవిష్యత్తు?
అని ఒక్కసారైనా ఆలోచించరా?
బైక్ మీద షికారు చేస్తూ బలాదూర్గా తిరుగుతుంటే
చూసి చూడనట్లు ఉండిపోతున్నారు,
ఆన్లైన్లో కొనడాలు,అరచేతిలో స్వర్గాలు రోజంతా
మొబైల్లో చాటింగులు చేస్తుంటే?
ఏమైపోతుందో తమ బిడ్డల
బంగారు జీవితం అని గుర్తులేదా?
ఎంజాయ్ చేయమని వారి కర్మకే వదిలేస్తున్నారు,
ఇకనైనా మేలుకోండి
ఓ తల్లిదండ్రులారా
ఒక్కసారైనా మీ పిల్లలను ప్రశ్నించారా!!
దగ్గర కూర్చుని ఒక రోజైనా మంచి మాటలు చెప్పారా!!
ఇకనైనా ఒకసారి జాగ్రత్తగా ఆలోచించండి?
వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయండి
ఓ తల్లిదండ్రులారా ఇకనైనా మేల్కొనండి

వి.జానకి రాములు గౌడ్

## హై స్కూల్ ప్రైమరీ స్కూల్ లలో ఉన్న సమస్యలను సెక్రటరీ దృష్టికి తీసుకెళ్తాం

టాయిలెట్స్ బాత్రూమ్స్ వాటర్ ప్రాబ్లం వెంటనే స్పందించిన గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ రాజేందర్



ప్రజా గొంతుక// ప్రతినిధి// మహేశ్వరం //ఫిబ్రవరి 17

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్పేట్ గర్ల్స్ హైస్కూల్ ప్రేమ హైస్కూల్ లోపల టాయిలెట్స్ బాత్రూమ్స్ వాటర్ ప్రాబ్లం వెంటనే స్పందించి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ రాజేందర్ గ్రామ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్తామని సమస్యను సోమవారం వరకు కంప్లీట్ చేస్తామని మాట ఇవ్వడం జరిగింది సెక్రటరీ చంద్రకర్ గౌడ్ గ్రామ సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎర్ర నవీన్ కుమార్ వాటర్ మెన్ ఎర్ర రమేష్ గ్రామపంచాయతీ సిబ్బంది బుజెంధర్ గర్ల్స్ హై స్కూల్ ప్రైమరీ స్కూల్ టీచర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మేడారం జాతర బస్ స్టాండ్ ను ప్రారంభించిన పంచాయతి రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.



ములుగు : మేడారం జాతర కోసం ప్రత్యేకంగా 60 ఎకరాల స్థల విస్తీర్ణంలో ఏర్పాటు బస్ స్టాండు ప్రాంగణాన్ని మంత్రి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,ఎస్పీ శబరిష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కు ఆర్టీసీ ప్రత్యేకంగా ఆరు వేల బస్ లను నడపడానికి సిద్దంగా ఉందని, మహాలక్ష్మి పథకం ద్వారా జాతరకు మహిళ భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి భక్తుల రద్దీ దృష్ట్యా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత జాతర తో పోలిస్తే ఈసారి జాతరకు ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని , భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు అరవై ఎకరాల స్థల విస్తీర్ణం లో సువిశాల బస్ స్టాండ్ ప్రాంగణం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ 18 తేదీ నుంచి 25 వ తేదీ వరకు భక్తులకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ , వరంగల్ ఆర్ ఎం శ్రీలత, స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో ఘనంగా శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకుడు కొప్పుల అనిల్ రెడ్డి

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సేవలల్ మహారాజ్ 285 వ జయంతి వేడుకలు ర్యాలీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకుడు కొప్పుల అనిల్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు, వారితో పాటు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు విక్కినాయక్ హరిలాల్ శంకర్ రఘు పాండు వివిధ పట్టణ మరియు గ్రామాల సేవల సంఘాల సభ్యులు వీర అభిమానులు పరిగి పట్టణ వాసులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెద్దవంగర నూతన ఎస్సై గా బి. మహేష్

పెద్దవంగర,ఫిబ్రవరి 17(ప్రజా గొంతుక )



శాంతి భద్రతల పరిరక్షణే తమ ధ్యేయమని పెద్దవంగర ఎస్సై బి.మహేష్ పేర్కొన్నారు. ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేసేందుకు 24 గంటల పాటు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడం తో పాటు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తా మన్నారు.ప్రజలు పోలీస్ శాఖకు సహకారం అందించాలని, ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు.మహిళా రక్షణ కోసం షీ టీంలు పనిచేస్తాయని, ఈవ్ టీజింగ్,ర్యాగింగ్ కు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

## శతమానం భవతి..

జర్నలిస్టు కేపీకి శుభాకాంక్షలు తెలిపిన గోపాల్ రెడ్డి

షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి



“శతమానం భవతి శతాయుః పురుషశ్శతేంద్రియ ఆయుష్యేవేంద్రియే ప్రతితిష్ఠతి” అంటూ షాద్ నగర్ జర్నలిస్ట్ కేపి దంపతులకు యువ నాయకులు గొటిక గోపాల్ రెడ్డి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టు కెపి, శ్యామల దంపతుల వివాహ వార్షికోత్సవము సందర్భంగా ఆయన స్వగృహంలో భారీ గజమాలతో కేక్ కట్ చేయించారు. అనంతరం విషెస్ తెలిపారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు గోపాల్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

- భీష్మాష్టమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, భజనలు
- భజన భక్త మహిళలకు చీరలు పంపిణీ చేసిన ప్రధాన అర్చకులు రఘుపతిరావు



షాద్ నగర్/ప్రజా గొంతుక ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం మధ్వ నవమి ని పురస్కరించుకొని భీష్మాష్టమి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రామచంద్రరావు, రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామికి ఆరాధన, అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యులు స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. లింగారెడ్డి గూడా గ్రామానికి చెందిన తబలా ప్రవీణ్ బృందం మరియు మన్ మర్రి గ్రామానికి చెందిన భజన భక్త బృందం సభ్యులు ఆలయంలో పెద్ద ఎత్తున భజనలు చేసి భక్తి గీతాలు పాడారు. ఈ పూజా కార్యక్రమంలో హైదరాబాద్ హైకోర్టు న్యాయవాది రాధా కిషన్ రావు, పద్మావతి దంపతులు తదితరులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవాలయంలో ప్రతి శనివారం పల్లకి సేవలో పాల్గొనే భజన భక్త బృందం మహిళలకు ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా భజన భక్తులు ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్. కుమార్ గౌడ్, వసంతరావు, రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, క్యాసెట్ శ్రీనివాస్, లక్ష్మణ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకర్ గౌడ్, హనుమంత్ రెడ్డి, సుప్ప నరసింహులు, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, వీఆర్వో బచ్చన్న, కొత్త సత్తయ్య గౌడ్, క్యాసెట్ శ్రీనివాస్, యాదయ్య, రమేష్ , రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థికి బీమా పథకం కింద రెండు లక్షలు అందజేత

ప్రజా గొంతుక/ మహబూబాబాద్/ ఫిబ్రవరి/ 17



అర్పన పల్లి గ్రామము బోదాస్ మధు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు వారికి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్నందున బిబీమా పథకం కింద రెండు – లక్షల రూపాయలు బిలిమహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్. భూక్య మురళి నాయక్ గారిబిఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు జిన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి గారు మాజీ సభ్యుడు దసురు నాయక్ చేతుల మీదుగా మృతుడి కుటుంబానికి చెక్కును అందజేయడం జరిగింది.

## సబ్ ఇన్‌స్పెక్టర్ అన్వేష్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు







ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, కుల్కచర్ల మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శ్రీ అన్వేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువతో సన్మానం చేసిన కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వారితో పాటు ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎస్టీ సెల్ అధ్యక్షుడు నాగని ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ టి ఆర్ ఆర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్, పరిగి సోషల్ మీడియా కన్వీనర్ భీమ్ భాస్కర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బాలకృష్ణ ,కె భాను ప్రకాష్, రమేష్ ,పవన్ ,గణేష్, స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# నిర్మాణంలో ఉన్న వృద్ధాశ్రమాన్ని పరిశీలన

– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజా గొంతుక పెద్దపల్లి :

సుల్తానాబాద్ లోని మార్కండేయ కాలనీలో నిర్మిస్తున్న వృద్ధాశ్రమం మార్చి 15 నాటికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం సుల్తానాబాద్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మార్కండేయ కాలనీలో నిర్మాణ పనులు జరుగుతున్న వృద్ధాశ్రమ పనులను పరిశీలించారు. మార్కండేయ కాలనీలో 70 లక్షల వ్యయంతో చేపట్టిన వృద్ధాశ్రమ నిర్మాణ పనుల పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వృద్ధాశ్రమంలో టైల్స్ వేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, వృద్ధులు తడికి జారి పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో జారే మార్బుల్, టైల్స్ వంటివి కాకుండా జారని రాళ్ళతో ఫ్లోరింగ్ పనులు చేయాలనీ కలెక్టర్ అధికారులకు సూచించారు. వృద్ధాశ్రమంలో పెండింగ్ ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేసి మార్చి 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఒకే ప్రాంగణంలో వృద్ధాశ్రమం, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, ఇతర సంక్షేమ భవనాలు వచ్చే విధంగా ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వృద్ధాశ్రమ ప్రాంగణంలో ప్రహరీ గోడ ఏర్పాటు చేసేందుకు 30 లక్షలు ఖర్చు వస్తుందని అధికారులు వివరించగా, అవసరమైన నిధులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ప్రహరీ గోడ నిర్మించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.



ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డీఈ– కే.దేవేందర్, సి.డి.పి.ఓ. కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ విజేతలు

ప్రజా గొంతుక న్యూస్ // భీమాదేవరపల్లి

మూడవ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ టోర్నమెంట్ ఏడో తారీఖు నుండి 11 వ తారీకు ఫిబ్రవరి 2024 సంవత్సరంలో న్యూఢిల్లీ కేడి జాదవ్ ఇండోర్ స్టేడియం లో అంతర్జాతీయ పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో హనుమకొండ జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ నుండి 13మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొనడం జరిగింది. అందులో ఒక్కొక్కరు మూడు మూడు ఈవెంట్లు పాల్గొనడం జరిగింది ఒక్కొక్కరికి అంతర్జాతీయ స్థాయిలో మెడల్ సాధించడం జరిగింది అని హనుమకొండ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీ సిరిగిరి తిరుపతి తెలపడం జరిగింది వివరాలకు వెళ్తే సీనియర్ విభాగంలో ఎం సంతోషిని మూడు ఈవెంట్లు మైనస్ 50వేట్ కేటగిరీలో పాయింట్ ఫైటింగ్ లో బ్రాంజ్ మెడల్ మరియు కిక్ లైట్ లో మైనస్ 50 వెయిట్ కేటగిరిలో సిల్వర్ మెడల్ క్రియేటివిటీ ఫార్మ్ లో బ్రాంచ్ మెడల్ జూనియర్ విభాగంలో జి శ్రీకర్ మైనస్ 63 వెయిట్ కేటగిరిలో పాయింట్ ఫైటింగ్ కిక్ లైట్ క్రియేటివిటీ ఫామ్స్ లో రెండు బ్రాంచ్ ఒక సిల్వర్ పి పాంచ్ జన్య మైనస్ 47 వెయిట్ కేటగిరి వన్ బ్రాంచ్ కిక్ లైట్ సిహెచ్ సాయిరామన్ మైనస్ 24 క్యాటగిరి టు బ్రాంచ్ మెడల్స్ పాయింట్ క్రియేటివిటీ ఫామ్స్ జీ పునర్వి మైనస్ 28



విభాగంలో పాయింట్ ఫైటింగ్ క్రియేటివిటీ ఫార్మ్ లో రెండు బ్రాంచ్ మెడల్ డి వాగ్దేవి రెడ్డి గోల్డ్ మెడల్ పాయింట్ ఫైటింగ్ ప్లస్ 47 వెట్ క్యాటగిరిలో ప్లేస్ 47 లైట్ కాంటాక్ట్ లో బ్రాంచ మెడల్ డి విభావాస్ రెడ్డి మైనస్ 47 క్యాటగిరిలో రెండు బ్రాండ్ మెడల్స్ పాయింట్ ఫైటింగ్ లైట్ కాంటాక్ట్ లో కే సాత్విక మైనస్ 37 క్యాటగిరి ఫిమేల్ లో రెండు బ్రాంచ్ మెడల్స్ కే సాత్విక్ మైనస్ పాయింట్ ఫైటింగ్ బాయ్స్ ఒక బ్రాంచ్ మెడల్ లో ఎండి అమ్రిన్ రెండు ఎతీశీఅఓవ మెడల్స్ పాయింట్ ఫైటింగ్ క్రియేటివిటీ ఫార్మ్ జి ఓం సాయి క్రియేటివిటీ ఫార్మ్ లో బ్రాంచ్ మెడల్ ఎస్ వినిషా శ్యామల పాయింట్ ఫైటింగ్ కిక్ లైట్లు లో ఒక సిల్వర్ ఒక బ్రాంచ్ మెడల్ ఏ సిరి చందన పాయింట్ ఫైటింగ్ లైట్ కాంటాక్ట్ లో రెండు బ్రాంచ్ మెడల్స్ సాధించడం జరిగింది ఈ యొక్క అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల లో సిరిగిరి తిరుపతి రింగ్ రిఫరీ గా చేయడం జరిగింది మరియు కోచ్గా సిరిగిరి సాంబశివ పాల్గొనడం జరిగింది వీళ్ళందరినీ తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ రామాంజనేయులు మరియు మహిపాల్ గారు అభినందించారు విద్యార్థి తల్లిదండ్రులు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వ్యాపార కేంద్రంగా మారిన చిన్న మేడారం జాతర నిర్వహణపై విచారణ

టెండర్లు అన్నీ రద్దు చేయాలని అడిషనల్ కలెక్టర్ కు నివేదిక...

కనీస వసతులు లేవంటూ అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు....



రాజాపేట ఫిబ్రవరి 17 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

మండలంలోని చిన్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణపై శనివారం అధికారులు విచారణ జరిపారు. పత్రికలలో వచ్చిన వార్తలకు అడిషనల్ కలెక్టర్ స్పందించి పూర్తిస్థాయి విచారణ జరిపి నివేదికను వెంటనే సమర్పించాలని రాజపేట మండల ఎం పి ఓ దినకర్ కు ఆదేశాలు జారీ చేయడంతో, జాతర గద్దెల వద్ద కమిటీ సభ్యులతో విచారణ జరిపారు. పూర్తిస్థాయిలో వివరాలు సేకరించారు. దాదాపు అన్ని విభాగాలలో టెండర్లు వేయడంతోపాటు, మద్యం విక్రయ0, అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు టికెట్టు కొనాలని నిబంధన కూడా విచారణలో తేలింది. జాతరలో కనీస వసతులు లేకపోవడం, కేవలం లాభాలు ధనార్జన కోసమే 11 కుటుంబాల ట్రస్టు సభ్యులు జాతరను కొనసాగించడం చేస్తున్నట్లు విచారణలో తెలుసుకోవడంతో సదురు ఎంపీవో కూడా అసహనం వ్యక్తం చేశారు. చిన్న మేడారం జాతరను దేవాదాయ శాఖ పరిధిలో కలపాలని నిర్వాహకులు ఎంపీ ఓ కు తెలిపారు. పూర్తిస్థాయి టెండర్లు రద్దు చేయాలనీ, కనీస వసతులు కూడా జాతరలో లేవని అడిషనల్ కలెక్టర్ కు పంపే నివేదికలో పేర్కొననున్నట్లు ఎంపీవో చెప్పారు. సామాన్య పేద భక్తులకు ఆర్థిక భారం మోపకుండా జాతర ఉండాలంటూ భక్తులు తెలిపారు.



## సమ్మక్క సారలమ్మ కమిటీ సభ్యులతో పోలీసుల అవగాహన సదస్సు

–పెద్దపల్లి ఏసిపి.జి కృష్ణ

ప్రజా గొంతుక పెద్దపల్లి :

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు ఐపిఎస్., (డిఐజి) ఆదేశాల మేరకు పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలోని సమ్మక్క సారలమ్మ జాతర జరిగే ప్రాంతాలలోని కమిటీ సభ్యులతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ...ఇది మనందరి జాతర అని అమ్మవార్లకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.జాతరలో భక్తుల సౌకర్యార్థం అధికారులు, కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, యువత సమన్వయం చేసుకొని జాతరను ఘనంగా నిర్వహించుటకు ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు. వివిధ ప్రాంతాల నుండి భక్తులు లక్షల్లో అమ్మవార్లను దర్శించుకోవడానికి వస్తారు కనుక వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నదని , కమిటీ సభ్యులు, యువత, స్థానిక ప్రజలు పోలీసులు కలిసి పని చేస్తే జాతరను విజయవంతంగా నిర్వహించుకోగలుగుతామని దీనికి ముఖ్యంగా యువత సహకరించాలని ఏసీపీ తెలియచేసారు. జాతర కు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాల ఏర్పాట్లు, దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది కలగా కుండా, జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు, ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రహదారుల మరమ్మత్తు, పార్కింగ్ స్థలాల గుర్తింపు, త్రాగు నీటి ఏర్పాట్లు, స్నానాలు ఘాట్ పరశీలన, అక్కడ కావాల్సిన ఏర్పాట్లు, విద్యుత్ లైట్స్, సౌకర్యం, సీసీ కెమెరాలు, వీడియో కెమెరాల ఏర్పాట్లు, ప్రస్తుతం ఉన్న సదుపాయాలు, కావాల్సిన వాటిపై చర్చించి, పలు సూచనలు చేయడం జరిగింది.

సిఐ సుల్తానాబాద్ కె.జగదీష్, జూలపల్లి ఎస్ ఐ ఎన్.శ్రీధర్,పొత్కపల్లి ఎస్ఐ జి.అశోక్‌రెడ్డి, కాల్వశ్రీరాంపూర్ ఎస్ఐ. బి.ఓంకార్ యాదవ్,సుల్తానాబాద్ ఎస్ఐ. బి.వినిత, సర్కిల్ పరిధిలోని జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






ప్రజా గొంతుక
ఆదివారం 18 ఫిబ్రవరి 2024

## సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం

సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ ఆధ్వర్యంలో కమాండెంట్ రితేష్ ఠాకూర్ ఆదేశాల మేరకు కె.రేగుబల్లి-1 గౌరారం, మంగవాయిబాడువా, ఏకలవ్య పాఠశాల విద్యార్థులకు శనివారం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో ఏ జి హెచ్ ఎస్ కె రేగుబల్లి, మంగువయబాడువా టీములు ఫైనల్ కి చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో సి. ప్రీత, డి.ఎస్.పి రేవతిఅర్జునన్, దుమ్ముగూడెం సిఐ బి. అశోక్, కె.రేగుబల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి. నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపిడిఓ బి.వేణుమాధవ్



పెద్దవంగర ఫిబ్రవరి 17(ప్రజా గొంతుక)

పెద్దవంగర మండలం లోని చిన్నవంగర మరియు బావోజి తండా గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శి మరియు ఫీల్డ్ అసిస్టెంట్ ల తో పాటు నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సరీలలో పెంచుతున్న మొక్కలకు క్రమం తప్పకుండ నీరు పట్టాలి అన్నారు. ఇప్పటివరకు ఎన్ని మొక్కలు పెంచారు మరియు ఎన్ని రకాల మొక్కలు నాటరో వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## జాల మైసమ్మ తల్లి పౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం



రాజాపేట, ఫిబ్రవరి 17 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

మండలంలోని జాల గ్రామానికి చెందిన బర్మ సిద్ధమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందింది విషయం తెలుసుకున్న గ్రామస్తులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ద్వారా ఎనిమిది వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, బిజెపి మండలాధ్యక్షుడు కాయితి బాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధమల్ల నరసింహులు, నాయకులు కొండ మహేందర్ రెడ్డి, ఠాకూర్ బీకాంసింగ్, పున్ రాజ్ సింగ్, కొన్యాల పరమేశ్వర్ రెడ్డి, కోటగిరి బాలాచారి, పారుపల్లి సంజీవరెడ్డి, మునిగంటి వెంకటేష్, కొల్లూరి చంద్రయ్య, దొబ్బల గణేష్, గుర్రాల బాల కనకయ్య పాల్గొన్నారు.

## మహమ్మద్ యాకూబ్ పాషా ఆధ్వర్యంలో వర్ధన్ ఆశ్రమంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా హమ్ సాత్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,బి.ఆర్.ఎస్ ముస్లిం మైనార్టీ నాయకులు యం.డి యాకూబ్ పాషా ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని వర్ధన్ అనాధ పిల్లల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేసి కేసిఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలోని అనాధ పిల్లలకి ఫ్రూట్స్ పంపిణీ చేశారు. అనంతరం మహమ్మద్ యాకూబ్ పాషా మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత జనహృదయనేత మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా పేద పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.





# ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నాణ్యతతో కూడిన విద్య ప్రతి విద్యార్థికి అందేలా కృషి

ప్రజా గొంతుక పెద్దపల్లి :

ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యా బోధన అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న పేరెంట్, టీచర్స్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేస్తున్నామని అన్నారు. పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నాణ్యతతో కూడిన విద్య అందించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం భవిష్యత్తులో మంచి స్థానానికి చేరుకునేందుకు పాఠశాలలోని ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు సైతం కృషి చేయాలని, విద్యార్థులు రెగ్యులర్ గా పాఠశాలకు హాజరయ్యే విధంగా చూడాలని, పాఠశాలల్లో విద్యార్థులకు నేర్పే అంశాలను ఇంటివద్ద పునరావృతం చేసేలా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కలెక్టర్ కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సైతం విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన అనుభవం,నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాల ద్వారా ప్రతి విద్యార్థికి పాఠ్యాంశాలు అర్థమయ్యే విధంగా ఉన్నతమైన విధానాల ద్వారా విద్య బోధన చేస్తున్నామని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన ఫలితాలు సాధన దిశగా కృషి చేస్తున్నామని, ప్రతినెల పేరెంట్, టీచర్స్ సమావేశం నిర్వహిస్తున్నా మని, ఇందులో తల్లిదండ్రులు తమ ఫీడ్ బ్యాక్ తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో మంచి విద్య అందించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నామని, లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమం క్రింద జిల్లా అధికారులంతా ప్రతివారం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి భోజన నాణ్యత పరిశీలిస్తున్నారని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్య అందిస్తూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పి తల్లిదండ్రులు తమ డబ్బు వృధా చేసుకోవద్దని, ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# శంషాబాద్ మున్సిపాలిటీ పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలన

- మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్.సుష్మా మహేందర్ రెడ్డి
- శంషాబాద్ 23వ వార్డును అభివృద్ధి చేయడమే నా ముఖ్య లక్ష్యం కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డి

ప్రజా గొంతుక : రంగారెడ్డి జిల్లా బ్యూరో ఆర్ ఆర్ గౌడ్

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హుడా ఫౌండ్ తో 23వ వార్డ్ లో సీసీ రోడ్ నిర్మాణం చెప్పటతున్న.మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్.సుష్మా మహేందర్ రెడ్డి పనులను పరిశీలించిన శంషాబాద్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ ,స్రవంతి శ్రీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సిసి రోడ్డు లేక ఇబ్బందిగా ఉండేదని రాజేంద్ర నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు



ప్రకాష్ గౌడ్ ,మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్ సుష్మ మహేందర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ సహకారంతో 23వ వార్డును అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ముందుంచుతానని సీసీ రోడ్ పనులల్లో నాణ్యత పాటించాలని మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్, కాంట్రాక్టుకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ చేవెళ్ల కవిత ప్రసాధ్ కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుర నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ కోలన్.సుష్మా మహేందర్ రెడ్డి,కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డి సహకారంతో అధిక నిధులు కేటాయించి మధురానగర్ అభివృద్ధికి సహకరిస్తు న్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కులగణన తీర్మానం చారిత్రక ఘట్టం

కొత్త నాగరాజు.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...




తెలంగాణ అసెంబ్లీలో కులగణన తీర్మానం ప్రవేశపెట్టి దాన్ని ఏకగ్రీవంగా ఆమోదింప చేయడం సంతోషించదగ్గ విషయమని, రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో ఇదొక చారిత్రక ఘట్టంగా మిగిలిపోతుందని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు అన్నారు. శనివారం గుర్రంపోడు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా బీసీ వర్గాలు జనాభా దామాషా ప్రకారం మేమెంతో మాకంత వాటా కావాలంటూ చేస్తున్న పోరాటానికి ఫలితమే అసెంబ్లీలో కులగణన తీర్మానం అని ఆయన అన్నారు. కులగణన చేపట్టడం ద్వారా రాష్ట్ర ప్రజలందరి వాస్తవ స్థితిగతులు తెలుస్తాయని, ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, రాజకీయ విద్య, ఉపాధి రంగాల్లో వారి స్థితిగతుల్ని మెరుగు పర్చుటకు కావాల్సిన ప్రణాళికల రూపకల్పనకు కులగణన సమాచారం ఉపయోగపడుతుందన్నారు. కులగణనకు శ్రీకారం చుట్టినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నర్సాపురం పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్




ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామం లోని సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు అధ్యక్షతన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఫిబ్రవరి మొదటి వారంలో లో జరిగిన గ్రాండ్ టెస్టు 1 ఫలితాల పై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం లొ విద్యార్థుల స్థితి గతులను విశ్లేషించి ఇంకా మెరుగైన ఫలితాల కొరకు ఏమి చేయాలో వివరించారు. పరీక్షల పై ఆందోళన చెందకుండా శ్రద్ధతో చదవాలని ప్రధానోపాధ్యాయులు తెలియచేశారు. తల్లి దండ్రులు కూడా తమ పిల్లలకు ఇంటివద్దకుడా మంచి గా చదిస్తామని తెలిపారు. కార్యక్రమం లొ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ కార్యాలయంలోని లిఫ్ట్ పునరుద్ధరణ

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సముదాయంలో రెండవ లిఫ్టు రిపేర్ లో ఉన్నందున కొద్ది రోజుల నుండి పని చేయలేదు. శనివారం రోజున జిల్లా కలెక్టర్ శివ లింగయ్య ఆదేశాల మేరకు ప్రజల సౌకర్యార్థం రిపేర్ చేపించి వినియోగంలోకి తీసుకొచ్చారు. దాంతో ఇప్పుడు కార్యాలయ భవన సముదాయంలో ఉన్న రెండు లిఫ్టులు పనిచేయడంతో కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తొలగనున్నాయి.



## మీ కోసం మేము ఉన్నాము సహాయక సమితి దాతల విరాళాలకు ఐటి మినహాయింపు

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ప్రతినిధి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కు చెందిన లయన్ నీలి ప్రకాష్ కష్టాల్లో ఉన్న బాధిత నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలనే సదుద్దేశంతో మీకోసం మేమున్నాం సహాయక సమితిని ఏర్పాటు చేశారు. నీలి ప్రకాష్ ఆ సంస్థకి ఫౌండర్ గా చైర్మన్ గా ఉన్నారు. ఇప్పటివరకు దాతల విరాళాలతో సమకూర్చిన సుమారు రూ.75లక్షలను 1లక్ష38 వేల మంది బాధిత కుటుంబాలకుఅందజేశారు. ఈ సంస్థ అభాగ్యులకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారు సేవా దర్పన్, బి ఎస్ ఎస్ సంస్థ ద్వారా సేవ రత్న జాతీయ పురస్కారాలతో ఆ సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ ను సన్మానించారు. దీనిని బట్టి చూస్తే మీకోసం మేమున్నాం సహాయక సమితి నిరుపేద గిరిజన ప్రజలకు ఏ విధంగా ఆసరాగా ఉంటుందో ఇట్టే అర్థమవుతుంది. ఈ సంస్థ నీతి అయోగ్ లో రిజిస్టర్ అయ్యింది%న%. ఈ స్వచ్ఛంద సంస్థకు పాన్ కార్డు సైతం రావడం జరిగింది. సేవ గుణం ఉన్న వ్యాపారస్తులు ప్రభుత్వ ఉద్యోగస్తులు , ఆదాయ పన్ను కట్టే వారందరికీ మీకోసం మేమున్నాం సహాయసమితికి విరాళం అందజేసిన యెడల ఆ వితరణ సొమ్ముకు పన్ను మినహాయింపు ఉంటుందని ఆ సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ తెలిపారు. దాతలు తమ సంస్థకు విరివిగా విరాళాలు ఇచ్చి నిరుపేద లకు అపన్నాహస్తం అందించాలనిఆయన కోరారు.

## సమగ్ర కుల జన గణన తీర్మానానికి ఆమోదం

మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలం కొలనూరు గేట్ దగ్గర విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,,ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాల్లో వెనుకబడిన తరగతులకు సమన్యాయం, సామాజిక న్యాయం దక్కడానికి ఈ కుల జన గణన తిరుగులేని అస్త్రం అవుతుంది అని అన్నారు అసెంబ్లీలో 1986 లో బీసీ కుల గణన చేపట్టడం జరిగింది అని ఆప్పటి నుండి ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి బీసీ కులగనన చేయలేదు అని అన్నారు

శాసన సభలో సమగ్ర కుల జన గణన తీర్మానానికి ఆమోదం చరిత్రాత్మక ఘట్టం అని కొనియాడారు రాష్ట్రంలో బీసీ జనాభా లెక్క తేల్చాలన్న ప్రజా ప్రభుత్వ నిర్ణయం అని అన్నారు.

బడుగు బలహీవర్గాల బాగోగుల కోసం కృషి చేసి అసెంబ్లీ లో ఆమోదం అయ్యేలా ముందు ఉండి నడిపించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి మరియు పెద్దపల్లి శాసన సభ్యులు విజయరామణారావు కి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాసారపు ఐలయ్య , కాసారపు శ్రీనివాస్ , గుండేటి కృష్ణస్వామి , గాజుల శివశంకర్ , మారావేణి రామస్వామి ,గాజుల కృష్ణ , అంబుల మల్లయ్య , కోమల్ల మధుసూదన్ , వెలుపుల కృష్ణస్వామి , తుమ్మల బాపు , గుండేటి శ్రీకాంత్ , వెలుపుల లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ



ప్రజా గొంతుక గద్వాల టౌన్

గద్వాల పట్టణ సమీపంలోని నది అగ్రహారం వద్ద గల శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. దేవాలయ నిర్వాహకులు ముందుగా పల్లకిని అలంకరించి శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తుల ను పల్లకిపై ఉంచి సాంప్రదాయ బద్ధంగా, ఆచారంగా అలంకరించి పల్లకి సేవను ప్రారంభించారు. శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి నది అగ్రహారం గ్రామ పురవీధుల మీదుగా ఈ పల్లకి సేవను నిర్వహించారు. ఈ పల్లకి సేవలో ఆలయం నిర్వాహకులతో పాటు భక్తులు కూడా పాల్గొన్నారు. భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి పూలు, పండ్లు, టెంకాయలు, పూలదండలు, ప్రసాదము తీసుకువచ్చి ఈ ఊరేగింపు ఉత్సవంలో పాల్గొన్నారు.స్వామి వారి ఈ పల్లకి సేవలో గద్వాల పట్టణ ప్రజలతోపాటు పరిసరి గ్రామాల భక్తులు కూడా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఈ పల్లకి సేవను కనులారా తిలకించారు.

## ఆరోగ్యాన్ని విస్మరించే ఆధునికత ప్రయోజనమేంటి...



- రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి
సామజిక కార్యకర్త

ప్రజా గొంతుక పెద్దపల్లి :

నేటి ఆధునిక జీవితంలో ఆర్థికంగా ఎదగడం తప్ప
ఆరోగ్యంగా బతకడాన్ని మనుషులు మరచిపోతున్నారు ..
చిన్నప్పటి నుంచే చదువులో ర్యాంకుల కోసం..
ఉద్యోగం చేసే సమయంలో సరైన భద్రత లేక..
పెళ్లీడుకొచ్చాక పెళ్లవుతుందో లేదో అని..
ఆ పై జీవితం సెటిల్ అవడంపై
ఇలా రకరకాల మానసిక సంఘర్షణలతో 30 ఏళ్ల ప్రాయానికే ఎన్నో రోగాలను కొనితెచ్చుకుంటున్నారు.
మారిన జీవనశైలి, మానసిక ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం వంటివి
పలు అనారోగ్యాలకు , అనర్థాలకి దారి తీస్తున్నాయి
గతంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఎన్నో విధానాలను పాటించే వారు.
అయితే ఎప్పటి నుంచో వస్తున్న సంప్రదాయ పద్ధతులు, క్రమంగా కనుమరుగవుతున్నాయి.
నేడు ఆధునిక పోకడలతో మన ఆరోగ్య అలవాట్లని విస్మరించి, అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నాము...
ఆరోగ్యమే మహా భాగ్యం అన్నారు పెద్దలు... కానీ పెద్దల మాటను పెడచెవిన పెట్టి,
నేడు ప్రతి ఒక్కరూ ప్రపంచంతో పోటీ పడడానికి ..కాలం కంటే వేగంగా పరిగెడుతున్నారు... ఎవ్వరి పనిలో వాళ్లు చాలా బిజీగా యంత్రాల్లాగా కాలం గడుపుతున్నారు... ప్రశాంతంగా గడపాల్సిన జీవితాలను,
నానా రకాల ఒత్తిడిలతో సతమతమవుతూ
నిస్సారంగా కాలం గడుపుతున్నారు...
డబ్బు సంపాదించడమే పరమావధిగా బ్రతుకుతూ
ఆరోగ్యాన్ని సైతం విస్మరిస్తున్నారు
ఈ క్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ అనారోగ్యానికి గురవుతున్నారు....
నానా రకాల జబ్బుల బారిన పడి
అర్థాంతరంగా చనువు చాలిస్తున్నారు....
అనేక రకాలుగా మానసిక ఒత్తిడికి గురవుతూ
హార్ట్ స్ట్రోక్ లు బ్రెయిన్ స్ట్రోక్ లు అంటూ అక్కడికక్కడే
కుప్పకూలి చనిపోతున్నారు... వీటన్నింటికీ కారణం, మారిన ఆహారపు అలవాట్లు, జీవన విధానం, అనవసరమైన విషయాలు ఆలోచించడం, ఒత్తిడికి గురవడము ..
వీటిని ప్రధాన కారణాలు గా చెప్పవచ్చు ...
ర్యాంకుల వేటలో క్రీడలు అటకెక్కాయి.
పిల్లలు టీవీ , స్మార్ట్ ఫోన్‌లతో గడిపేస్తున్నారు.
కుటుంబ సభ్యుల మధ్య ఆప్యాయత.. అనురాగాలు కనుమరుగవుతున్నాయి .
జీవనశైలిలో పెనుమార్పులు వచ్చాయి. ర్యాంకుల సాధనలో యువత ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదు.. సంప్రదాయ వంటలు, మాని, పాస్ట్‌ఫుడ్‌కు అలవాటు పడుతున్నరు ... నిద్రపోయే సమయం తగ్గింది. వ్యాయామం లేని కారణంగా శరీర పటుత్వం తగ్గిపోతుంది. వీటన్నిటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది
ఆరోగ్యం అన్నింటికంటే ముఖ్యమైనది కాబట్టి అందరూ ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టాలి...
యోగ ధ్యానం వంటి వాటినీ అనుసరిస్తూ
మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలి.....
మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడే
మనం ఏదైనా సాధించగలం
అందుకే ప్రశాంత ,,ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం మన బాధ్యతగా భావించి
ఆ దిశగా జీవితాన్ని కొనసాగించినపుడే
ఆరోగ్యకరమైన ,ఆనందకరమైన జీవితాన్ని పొందగలం.

## పరిగి పట్టణంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిగి పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో, తెలంగాణ జాతిపిత ఆపరా భగీరథుడు రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హాజరై కేక్ కట్ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించాలని కేసీఆర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు, వారితో పాటు ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుందా అశోక్ కుమార్ జడ్పిటిసి ప్రవీణ్ కుమార్ కౌన్సిలర్స్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పోరాట ఫలితమే ఈ విజయం

సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి





ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

పోరాట ఫలితంగానే విజయాలు సాధిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు.బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ 174 సర్వే నెంబర్ లో ప్రభుత్వ భూమి ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం సిపిఎం పార్టీ పోరాట ఫలితంగానే అని అన్నారు. గత ప్రభుత్వంలో అధికార బలంగా అక్రమ కేసులు బనాయించారని, అయినా భయపడకుండా పోరాటం చేయడం వల్ల ఈరోజు ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని అన్నారు. ఇప్పుడు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ గతంలో గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా భూ పోరాటంలో జైలుకు వెళ్లిన వారిని, కేసులు నమోదైన వారిని సాల్వలతో సత్కరించారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజెందర్, జోగు ప్రకాష్, బొట్ల శేఖర్, బాల్నె వెంకటమల్లు, మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, మిన్నాలాపురం ఎల్లయ్య, ఎడబోయిన రవీందర్ రెడ్డి, బైరగోని బాలరాములు, రామగళ్ళ ఆశోక్, అన్నెబోయిన శ్రీను, అన్నెబోయిన రాజు, గంధమళ్ళ మనోహర్, బొట్టు సూరి, తాదూరి వెంకటమ్మ, భూ పోరాట నాయకులు పర్వతం నర్సింహులు, కడకంచి బాలారాజు, చింతల కరుణాకర్, పర్వతం యాదగిరి, తూర్పాటి యాదగిరి, పత్తి వెంకటయ్య, గంగరబోయిన బుచ్చమ్మ, గంగరబోయిన హరిసరణ, బాచేట్టి శోభ, గంధమళ్ళ నవనీత, రాజమ్మ, హంసవ్వ, కలమ్మ, గొలనుకొండ ఈధమ్మ, ఎల్లవ్వ, తదితరులు పాల్గొన్నారు.

### జాతర విజయవంతం చేయడంలో

# మీడియా కీలక పాత్ర పోషించాలి

- పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.
- మీడియా ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న మంత్రి



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి:అనిల్ కుమార్.

ములుగు : శనివారం మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉమ్మడి వరంగల్ జిల్లా మీడియా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన మీడియా ఆత్మీయ సమ్మేళనం లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాన్ని , మీడియా టీ షర్ట్ లను మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , ఎస్పీ శబరిష్ లతో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతర విజయవంతం చేయడం లో మీడియా కీలక పాత్ర పోషించాలని అన్నారు. జాతర కు రాలేని భక్తులకు మీడియా ప్రసార సాధనాల ద్వారా ఇంట్లోనే టెలివిజన్ చూస్తూ వన దేవతల దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని , శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర కీర్తి ప్రతిష్టలు ప్రపంచ నలుమూలల తెలిసే విధంగా కవరేజ్ చేయాలని అన్నారు. జాతర లో కవరేజ్ కి వచ్చే మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని మీడియా ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూస్తామని తెలిపారు. అనంతరం మేడారం జాతర కు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు రూట్ మ్యాప్ తో ఉన్నా వీడియో ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి శ్రీజ, ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరిషెట్టి సంకీర్త్ , ఆర్డీఓ సత్యపాల్ రెడ్డీ , సమాచార శాఖ అనదపు డైరెక్టర్ లక్ష్మణ్ , జిల్లా పౌర సంబంధాల అధికారి ఎండీ రఫీక్, ఏపీఆర్ఓ వేణు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పుట్టిన రోజు ప్రత్యేక పూజలు నిర్వహించిన..

మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్



ప్రజా గొంతుక ఓదెల :

తెలంగాణ పోరాట యోధుడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ ఉద్యమ ఫలితం..నేడు తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్న స్వాతంత్రం తెలంగాణ ఉద్యమానికి ఊపిరి. బంగారు తెలంగాణ స్ఫూర్తి ప్రధాత మాజీముఖ్యమంత్రి వర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖరరావు కి జన్మదిన సందర్భంగా ఓదెల మండలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు,అర్చనలు చేపించటం జరిగింది.అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా యువత మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ,, కేసీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ నాయకులు పోలోజు రమేష్,చింతం మొగిలి,చింతం వెంకటస్వామి,రాచర్ల కుమార్,గడ్డం శ్యామ్,మద్దురి కుమారస్వామి,గడ్డం అజయ్,వినయ్,సతీష్, సాగర్, మధు,అనిల్, రాజేష్ తదితరులు పాల్గోన్నారు.

## గ్రామ శాఖ అధ్యక్షుడిని సన్మానించిన ఉపేందర్ రెడ్డి

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆకిరెడ్డి శ్రీధర్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల ఉపేందర్ రెడ్డి శాలువలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకిరెడ్డి శ్రీధర్ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిని, వారి నాయకత్వంలో గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరం కలిసి కృషి చేస్తామని తెలియజేశారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని అన్నారు.



## ఘనంగా బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రదసారది ప్రత్యేక తెలంగాణ రూపు శిల్పి బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70 వ పుట్టిన రోజు సందర్భంగా చౌటుప్పల్ లోని బి అర్ ఎస్ మండల,మున్సిపాలిటీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పేషెంట్లకు పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ జడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, రైతుబందు సమితి జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ,యాట యోగానందం మెట్టు మహేశ్వర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఢిల్లీమాధవరెడ్డి, అల్మాసిపెట కృష్ణ ,సహాయ కార్యదర్శి దొడ్డి మల్లేశ్, సోమిరెడ్డి,జనార్దన్ రెడ్డి, కౌన్సిలర్లు ఎండి బాబా షరీఫ్, బొడిగే బాలకృష్ణ తాడూరి పరమేష్ సీనియర్ నాయకులు సుర్వి మల్లేశ్ గౌడ్ దొడ్డి శ్రీశైలం కానుగుశేఖర్, గంగాదేవి రమేశ్ బాబు తదితరులుపాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన

బిఎంఎస్ శంషాబాద్ సోమో కారు టాక్సీ స్టాండ్ యూనియన్ సభ్యులు

ప్రజా గొంతుక :శంషాబాద్



శంషాబాద్ బిఎంఎస్ సోమో కారు టాక్సీ స్టాండ్ యూనియన్ డ్రైవర్ వెంకటేష్ హామీదుల నగర్ వాసి మృతి చెందిన సందర్భంగా ఆత్మకు శాంతి కలగాలని బిఎంఎస్ సుమో స్టాండ్ యూనియన్ సభ్యులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న, బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు, చింతల నందకిషోర్ గుప్తా,ఉపాధ్యక్షులు, సయ్యద్ హకారంతో బిఎంఎస్ శంషాబాద్ సోమో కారు టాక్సీ స్టాండ్ యూనియన్ అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో మృతుడు డ్రైవర్ వెంకటేష్ కుటుంబానికి యూనియన్ సభ్యులందరూ కలిసి,20వేల రూపాయలు 50 కిలోల బియ్యం ఐదు కిలోలు నూనె వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఆత్మకు శాంతి కలగాలని ప్రతి ఒక్క డ్రైవర్ కలిసి ఈ యొక్క కార్యక్రమాన్ని సహకరించిన యూనియన్ సభ్యులందరికీ సుమో స్టాండ్ శంషాబాద్ అధ్యక్షులు రాజు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. మృతుని కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు అధ్యక్షులు-కుమ్మరి రాజు,ఉప అధ్యక్షులు-ఎండి ఇబ్రహీం,గుడాల కుమార్,ఉట్ల గిరి,ప్రధాన కార్యదర్శులు-నీలం శ్రీనివాస్ గౌడ్,కార్యదర్శులు-మామిళ్ళ బాలరాజు,బీర్ల దస్తగిరి,విజయ్ కుమార్,సంఘటన కార్యదర్శులు,పిల్లి లక్ష్మణ్,కొంకర రాజు,కార్యాలయ కార్యదర్శి,ఎండి అమిత్,రాహులపల్లి సురేష్,కోశాధికారి-కుమ్మరి సాయిబాబు సలహాదారులు,కొండ ఈశ్వరయ్య,చుక్క రమణ గౌడ్ కూరగాయల అంజయ్య.